


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

సోమవారం, 09 జూన్ 2025

పేజీలు 09


## మీ ఇళ్లలో మహిళలు లేరా..?
## ఏంటి ఈ సంస్కార హీనమైన మాటలు

- అమరావతి మహిళలకు జగన్ రెడ్డి, భారతి రెడ్డిలు క్షమాపణ చెప్పాలి
- ఆ జర్నలిస్టులపై కఠిన చర్యలు తీసుకోవాలన్న ఎమ్మెల్యే పరిటాల సునీత
- రామగిరి మండలంలో అత్యాచారానికి గురైన బాలికకు ఎమ్మెల్యే సునీత పరామర్శ
- మీ ఇంట్లో మహిళల్ని అయితే ఇలా రోడ్డుకు లాగుతావా ప్రకాష్ రెడ్డి



**రాప్తాడు మేజర్ న్యూస్ :** సాక్షి ఛానల్ డిబేట్ లో జర్నలిస్టుల ముసుగులో ఉన్న సంస్కారహీనులు చేసిన వ్యాఖ్యలకు జగన్ రెడ్డి, భారతి రెడ్డిలు క్షమాపణ చెప్పాలని ఆదివారం రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత డిమాండ్ చేశారు. గత శనివారం రోజు సాక్షి ఛానల్ డిబేట్ లో రాజధాని అమరావతిపై జర్నలిస్ట్ కృష్ణంరాజు చేసిన అభ్యంతరకరమైన వ్యాఖ్యలపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవతల రాజధానిగా ఉన్న అమరావతిపై ఏవరూ కూడా ఇలాంటి వ్యాఖ్యలు చేయరని చెప్పారు. గతంలో తమ భూముల్ని ఇచ్చి త్యాగం చేసిన గొప్ప మనసున్న వారు అక్కడి మహిళల న్నారు. ఆతర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి రాజధానిలో విధ్వంసం సృష్టిస్తుంటే... అమరావతి ప్రాంత మహిళలు 1630 రోజులు ఉద్యమం చేశారని గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు దేవతల రాజధాని అంటే.. కృష్ణంరాజు అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. ఈ విషయాన్ని ఖండించాల్సిన కొమ్మినేని శ్రీనివాసరావు కనీస విజ్ఞత లేకుండా నవ్వుతు న్నారన్నారు. మహిళలపై ఇంత నీచంగా మాట్లాడితే చర్యలు తీసుకోవడంలో ఆలస్యం ఎం దుకని ప్రశ్నించారు. కొమ్మినేని, కృష్ణంరాజు ఇళ్లల్లో ఆడవాళ్లు ఉం టారనే విషయాన్ని వారు మరచి పోయారా అని నిలదీశారు. వెంటనే వారిని అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కుంభకోణాలపై ప్రజాదృష్టి మళ్లించడానికే అమరావతిపై ఈ దుర్మార్గపు దాడి చేయించారని సునీత అన్నారు.

మిగతా 2లో

# తహశీల్దార్ కు బిట్ కాయిన్స్ ఉచ్చు!?

- భర్త చేస్తున్న పనులకు ఇరకాటంలో భార్య
- మండలంలో ఆ అధికారిణి అవినీతి కొద్దికొద్దిగా వెలుగులోకి
- లేని భూములు ఉన్నట్లుగా ఆన్లైన్ చేసినట్లు ఆరోపణలు
- పాలకుల సాకుచూపి వంక అక్రమణదారులకు సహకారం
- కబ్జాలతో కనుమరుగవుతున్న ప్రభుత్వ భూములు
- నార్పలలో సామాన్యులకు ఇబ్బందిగా మారుతున్న రెవెన్యూ సేవలు


యు:బ'ట్ 'బ'ట్‌లోను..
ప్రభుత్వ లింకులు!
ఇల్లీగల్ వ్యవహారాల్లోకి తలదూరుస్తున్న ఉద్యోగులు




శింగనమల, మేజర్ న్యూస్ : ఎవరో జ్వాలను రగిలించారు వేరెవరో అందుకు బలవుతున్నారా. ఆ పాటలోని పరమార్థం అచ్చు గుద్దినట్లుగా భర్త చేస్తున్న పనులకు ఇరకాటంలో ఆ భార్య. ఆ మహిళా మండల ఉన్నత రెవెన్యూ అధికారిని ముక్కు సూటిగా చెప్పాలంటే తహశీల్దార్ కు బిట్ కాయిన్స్ ఉచ్చు బిగుసుకుంటున్నట్లు గా కనబడు తుంది. మన దేశానికి సంబం ధంలేని, విదేశీ బెట్టింగ్ సంస్థ కు సంబంధించిన యూ బిట్ కాయిన్స్ లో లెక్కకు మించినంత లెక్కను ఆ అధికారిణి భర్త అందులో పెట్టేశా డు. అంతటితో ఆగకుండా ఆమె అధికారాన్ని అడ్డంపెట్టి ఇందులోకి మరి కొంతమంది ప్రముఖులను తమ కుటుంబం గ్యారెంటీ అంటూ వారి డబ్బంతా బిట్టు బిట్టులోను బిట్ కాయిన్స్ అంటూ పెట్టించేశాడు. తీరా చూస్తే వీరిని నమ్మి పెట్టు బడులు పెట్టిన వారంతా ప్రస్తుతం ఆ బిట్ కాయిన్ సంస్థ పేరు మార్చి మరొకరికి బదలాయిం పు లేకుండా బిట్ కాయిన్ సొమ్ము తీసుకోకుండా చేయడంతో వారి పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యి అన్నట్లుగా తయారైం దని తెలిసింది. తమకు జరిగిన మోసాన్ని పోలీసులతో చెప్పుకోలేక పెట్టిన సొమ్ము ఆ తహసిల్దార్ భర్త నుండి రాబట్టుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పలువురు మేజర్ న్యూస్ వద్ద వారి వారి గోడు వెళ్ళబుచ్చుకున్నారు. ఇది కూడా సైబర్ నేరాల్లో ఒకటి గా పలువురు భావిస్తున్నారు. ఇదే విషయంపై ఇప్పటికే జిల్లా పోలీసు అధికారులకు 'మేజర్ న్యూస్' కథనాల రూపేణా తీసుకెళ్లింది

మిగతా 5లో

## పోలీస్ కాంప్లెక్స్
# "అద్దె గదుల్లో గలీజులు!"

- ఒక్క రాఘవేంద్రను టచ్ చేస్తే అక్రమాలు మొత్తం వెలుగులోకి..
- జిల్లా ఎస్పీనీ సైతం బురిడీ కొట్టిస్తున్న అద్దెదారులు
- అక్రమ గదుల నిర్వహణలో ఆ శాఖ ఓ అధికారికి భారీగా తాయిలాలు
- ఉన్నతాధికారి విచారిస్తే ఇంటి దొంగల పని అవుట్..




అనంతపురం క్రైమ్, మేజర్ న్యూస్ : ఆ శాఖ అత్యంత పవిత్రమైన శాఖ, అన్ని శాఖలకు ఆశాఖే రక్షణ శాఖ. ప్రజల మాన ప్రాణ ఆస్తులను కాపాడే ఆ శాఖలోనే కొందరు తిన్నింటి వాసాలు లెక్కపెడుతున్నారు. కొన్నిచోట్ల జిల్లా ఎస్పీ పేరును వాడేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని మేజర్ న్యూస్ కు తెలిసింది. అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా అందిన సమాచారం మేరకు ఆ వివరాలు ఒకసారి పరిశీలిస్తే... అనంత నగర నడిబొడ్డున క్లాక్ టవర్ సమీపంలో ఒక పోలీస్ కాంప్లెక్స్ ఉంది. ఇందులో చాలా గదులు ఉన్నాయి . వీటన్నింటిని పోలీస్ వెల్ఫేర్ సొసైటీ కోసం అద్దె ప్రాతిపదికన గదుల కేటాయింపు జరిగిందని తెలిసింది. అయితే అందులోనే అసలు అద్దెల గలీజులు ఉన్నాయి అని తెలియ వచ్చింది.

**ఉదాహరణకు రాఘవేంద్ర హోటల్ లీజ్ కహాని...**

ఇతను పోలీస్ వెల్ఫేర్ సొసైటీ నిబంధనలకు

## నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలన్నదే నా సంకల్పం

- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

08 పేజీలో



## ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ బదిలీ

05 పేజీలో

- అవినీతి అక్రమాలే ప్రధాన కారణం - వైద్యాధికారులు ఉద్యోగుల వేధింపులతో తీవ్ర ఆరోపణలు
- సూర్య వరుస కథనాలతో అధికారుల స్పందన

# మీ ఇళ్లలో మహిళలు లేరా..? ఏంటి ఈ సంస్కార హీనమైన మాటలు

**మొదటి పేజీ తరువాయి**

**- ప్రకాష్ రెడ్డి మీ ఇంట్లో మహిళల్ని అయితే ఇలాగే రోడ్డుకు లాగుతారా..**

రామగిరి మండలంలో ఒక మైనర్ బాలికపై అఘాయిత్యం జరిగితే.. ఆ విషయాన్ని రోడ్డుకెక్కేలా చేస్తున్నారని ఎమ్మెల్యే సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధిత బాలికకు ఫోన్ లో పరామర్శించి.. ధైర్యం చెప్పారు. బాధిత బాలిక తల్లితో కూడా ఎమ్మెల్యే సునీత మాట్లాడా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ ఆ బిడ్డకు జరిగిన సంఘటన అత్యంత బాధాకరమన్నారు. వెనుక బాటు తనం, సరైన పర్యవేక్షణ లేకపోవడం.. బాలిక అమాయకత్వం వంటి అంశాలను ఆసరాగా చేసుకున్న కొందరు దుర్మార్గులు చేసిన సంఘటన ఇది అన్నారు. అయితే ఆ విషయాన్ని పదే పదే ప్రస్తావిస్తూ.. పార్టీలకు ఆపాదిస్తూ ప్రకాష్ రెడ్డితో పాటు వైసీపీ నాయకులు రాక్షసానందం పొందుతున్నారన్నారు. బాలిక ఎవరు.. సంఘటన ఎలా జరిగిందన్నది పదే పదే మీడియా ముందు ప్రస్తావిస్తూ రాజకీయం చేస్తున్నారన్నారు. పైగా దళిత ఎమ్మెల్యేలు ఎందుకు స్పందించడం లేదంటూ కులాలను కూడా లాగే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇప్పటికే ఈ దుర్మార్గానికి పాల్పడిన వారిని అరెస్టులు చేస్తున్నారని.. ఇందులో వైసీపీ వారు కూడా ఉన్నారని దానికి ప్రకాష్ రెడ్డి ఏం సమాధానం చెబుతారన్నారు. అదే మీ ఇళ్లలో అమ్మాయిలకు ఇలా జరిగితే.. ఇంత బహిరంగంగా మాట్లాడుతారా అంటూ నిలదీశారు. ఆ రోజుల్లో ధర్మవరంలో మహిళలు ఒక భయానక పరిస్థితుల్లో ఉంటే.. ధైర్యంగా నిలబడింది పరిటాల కుటుంబమని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా ఈ బాలిక విషయాన్ని ప్రభుత్వం, పోలీసులు చాలా సీరియస్ గా తీసుకున్నారని వివరించారు. బాలికకు ప్రభుత్వం తరుఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని.. దోషులను కఠినంగా శిక్షిస్తుందని స్పష్టం చేశారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు నీచ రాజకీయాలు మాని.. ఆబాలికకు అండగా నిలబడాలని.. అందరం ఆ కుటుంబానికి ధైర్యం చెప్పాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే సునీత అన్నారు.

## గంజాయి తరలిస్తున్న ఇద్దరి అరెస్ట్



అనంతపురం, మేజర్ న్యూస్ : గుంతకల్ రైల్వే పోలీస్ సూపరింటెండెంట్ గారి ఆదేశాల మేరకు తిరుపతి రైల్వే డిఎస్పి ధర్మవరం రైల్వే ఇన్స్పెక్టర్ వారి సూచనల మేరకు అనంతపురం ఆర్ పిఎస్ ఎస్ఐ వెంకటేశులు, జి. పవన్ కుమార్ రెడ్డి, జిఆర్పి సిబ్బంది ఆర్పిఎఫ్ సిబ్బంది కలిసి ఆదివారం ఉదయం అనంతపురం రైల్వే స్టేషన్ నందు రైలు మరియు ప్లాట్ఫార్ములు తనిఖీ చేయు సందర్భములో మధ్యాహ్నం సుమారు 12 గంటలకు సిపిఐ కాలనీ, కందుకూరు కొట్టాల, రాప్తాడు మండలం అనంతపురం జిల్లా కు చెందిన బిస్కెట్ ఫయాజ్ బిస్కెట్ మహబూబ్ పీరా ఇద్దరూ కలిసి భువనేశ్వర్ నుండి అనంతపురం నకు గంజాయి సుమారు 24 కేజీలను రెండు బ్యాగులో నందు తెస్తూ వాటిని అనంతపురం పరిసర ప్రాంతాలలో ఎక్కువ మొత్తమునకు అమ్ముకొనుటకు తీసుకొని వస్తూ ఉండగా అనంతపురం రైల్వే పోలీస్ వారు వారిని చాకచక్యంగా పట్టుకొని కోర్టుకు హాజరు పెట్టడం జరిగినది. గంజాయి విలువ సుమారు 1.20.000/- రూపాయలు ఉంటుంది అని వారు తెలిపారు.

## సంక్షేమ బోర్డు పునరుద్ధరణ కోసం పోరాడుదాం

**- భవన నిర్మాణ కార్మికుల ఐదవ జిల్లా మహాసభలో రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరణ కోసం... కార్మికులందరూ ఐక్యంగా పోరాడుదాం అని ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మిక సంఘం ఐదవ జిల్లా మహాసభలు ఆదివారం నగరంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ,రాజారెడ్డి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పోయిన ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని, రూ .4293 కోట్ల రూపాయలు ప్రభుత్వ పథకాలకు మళ్ళించారన్నారు.కార్మికులకు రావాల్సిన 56 వేల క్లైముల బకాయి ఉన్నాయన్నారు.చెస్సుల రూపంలో వసూలు చేసి కార్మికుల సంక్షేమ నిధిగా దాచిన సొమ్మును ప్రభుత్వం ఇలా వాడుకోవడం సరైంది కాదన్నారు.కార్మికుల శ్రేయస్సును పూర్తిగా ప్రభుత్వాలు విస్మరించాయన్నారు.50 సంవత్సరాలు పూర్తి అయిన కార్మికులకు ఫంక్షన్ ఇవ్వాలన్నారు,సంక్షేమ బోర్డును పూర్తి స్థాయిలో పునరుద్ధరించాలన్నారు.భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్,నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు, జిల్లా నాయకులు డోన్ రామంజినేయులు, లక్ష్మన్న, శ్రీరాములు,దుర్గప్ప పాల్గొన్నారు.

## కౌలు రైతులను ఆదుకోవాలి



పామిడి, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులను ఆదుకోవాలని ఏపీ కౌలు రైతుసంఘం జిల్లా కార్యదర్శి బాలరంగయ్య పేర్కొన్నారు. మండలంలోని గజరాంపల్లి గ్రామంలో ఆదివారం ఏపీ కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కౌలు రైతులు లక్షలు పెట్టుబడి పెట్టి పంటలు సాగుచేసి తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. గ్రామ సభలు ద్వారా కౌలు రైతులను గుర్తించి సీసీఆర్సీ కార్డులు ఇచ్చి అన్నదాత సుఖీభవ అందజేయాల న్నారు. 90శాతం రాయితీతో వేరుశనగ విత్తనాలు, మందులు పంపిణీ చేయాల న్నారు. ఈ నెల 11న చలో అమరావతికి కౌలు రైతులు తరలిరావాలని కరపత్రా లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి మల్లేష్, ఏపీ కౌలు రైతు సంఘం నాయకులు వెంకటేష్, రామాంజి, పెద్ద ఎర్రిస్వామి, పెద్ద లాలెప్ప, సుమతి, మారెన్న, రంగనాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



పామిడి, మేజర్ న్యూస్: పట్టణంలోని పదవ వార్డులో నివాసం ఉంటున్న నిరుపేద బోయ పాండు అనారోగ్యంతో మృతి చెందడంతో బాధిత కుటుంబానికి జనసేన పార్టీ నాయకులు ఆర్థికసాయం అందజేశారు. బోయ పాండు కిడ్నీ వ్యాధితో బాధప డుతూ ఆదివారం మృతి చెందడంతో ఆ కుటుంబం కుటుంబ పెద్ద దిక్కును కోల్పొయి తీవ్ర విషాదంలో కూరుకుపోయింది. విషయం తెలుసుకున్న జనసైని కులు రూ.10వేలు ఆర్థికసాయం అందజేసి మేమున్నామంటూ మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో లాయర్ సతీష్, సుబ్బు, వడ్డే రాము, శరత్, జమీర్, షేక్షావలి, రోషన్, సలీం పాల్గొన్నారు.

# "అద్దె గదుల్లో గలీజులు"

**మొదటి పేజీ తరువాయి**



విరుద్ధంగా హోటల్ వ్యాపారం సాగిస్తున్నాడు. పోలీస్ వెల్ఫేర్ సొసైటీ కింద ఎవరైనా షాపులను లీజ్ కు తీసుకోవాలంటే సవాలక్ష ఆంక్షలు పాటించాల్సిందే. దశాబ్దాలు గడుస్తున్న ఇప్పటికీ షాపులు అద్దెకు దొరక్క అనంతపురం వ్యాపారులు ఒకవైపు ఆవేదన చెందుతుంటే ఈయన మాత్రం ఏకంగా ఆరు షాపులను లీజుకు తీసుకొని మూడు పువ్వులు ఆరు కాయలుగా హోటల్ నిర్వహిస్తూ జిఎస్టి పన్నులు ఎగ్గొడుతున్నారని తెలిసింది. రాఘవేంద్ర హోటల్ యజమానిపై ఇంతవరకు ఏ శాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని **'మేజర్ న్యూస్' పరిశీలన చేయగా..**

అయినవారికి ఆకుల్లో కాని వారికి కంచాల్లో అన్న ఈయన వద్దకు వచ్చే అధికారులకు తనకు ఎస్పీ సహకారం ఉందని ఈయన చెబుతూ ఉండడం గమనార్హం.

అనంతపురం నగరంలోని నగర నడి బొడ్డున అది కూడా పోలీస్ శాఖ నేతృతంలో నడుస్తున్న పోలీస్ కాంప్లెక్స్ లో వ్యాపారాలు బిజీ బిజీగా సాగుతుంటాయి. అందులో షాపు తీసుకున్న వారికి వ్యాపారానికి డోఖా ఆదాయాలకు హద్దులేదని నానుడి. అలాంటి అద్దె గదుల్లో ఉన్నవారే దీర్ఘకాలికంగా ఉంటూ ప్రభుత్వానికి చెల్లించాల్సిన పలు రకాల పన్నులను ఎగ్గొట్టడం వెనుక ఆంతర్యం అవగతం కావడం లేదు. ఏది ఏమైనా పోలీస్ కాంప్లెక్స్ అద్దె గదుల్లో గలీజులకు సంబంధించి మంచి అధికారిక గుర్తింపు ఉన్న జిల్లా ఎస్పీ పేరును పలువురి వద్ద వాడడాన్ని అదే శాఖలోని పలువురు సిబ్బంది ఆవేదన చెందుతున్నారు. ఈ విషయంపై జిల్లా ఎస్పీ ఒకసారి ఈ అద్దె గదుల గలీజు వ్యవహారాన్ని గాడిలో పెట్టాలని పలువురు కోరుతున్నారు.




# కదిరి కొండచుట్టూ భక్తుల గిరి ప్రదక్షిణ



కదిరి టౌన్, మేజర్ న్యూస్: శ్రీ మత్ ఖాద్రీ లక్ష్మినరసింహ స్వామి వారి క్షేత్రం, శ్రీ వారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం రోజున కదిరి పట్టణానికి 5 కిలో మీటర్లు దూరంలో కుమ్మరవాండ్లపల్లి గ్రామంలో చెంచులక్ష్మి సమేతంగా శ్రీ కొండల లక్ష్మీ నారసింహుడుగా కొండల రాయుడుగా ఖాద్రీ కొండపై మొద టగా పాదం మోపా రని ప్రహ్లాదుడు, సప్త ఋషులు , సకల దేవతలు శ్రీ వారిని ప్రార్థించడం వల్ల ఈ ప్రదేశంలో శ్రీ వారు ఖాద్రీ నృసింహుడుగా ఇదే పర్వతంపై వెలిశారని ఖా అనగా 'విష్ణుపాదం' , 'అద్రి' అనగా "పర్వతం" అని అందుకే ఈ కొండకి స్తోత్రాద్రి అనే పేరు వచ్చిందని ప్రతీతి. ఇంతటి మహత్యం కలిగిన కదిరి కొండకి ప్రతినెలా స్వాతి నక్షత్రం రోజున శ్రీ వారి భక్తులు పెద్దయెత్తున గిరిప్రదక్షిణ చేపట్టడం జరుగుతుంది.ఈ క్రమంలోనే ఆదివారం స్వాతి నక్షత్రం సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు శ్రీ వారి ఆలయం వద్దకు చేరుకొని పాదయా త్రగా బయలుదేరిన అనంతరం ఆలయ అర్చకులు స్తోత్రాద్రికి పూజలు నిర్వహించి శ్రీ స్వామి వారి ఆశీస్సులతో ఖాద్రీ గిరిప్రదక్షిణ చేశారు. గిరిప్రదక్షిణ చేస్తున్న శ్రీ వారి భక్తులకు ఆలయ అధికారులు శ్రీ స్వామి వారి ప్రసాద వితరణ చేశారు. శ్రీ ఖాద్రీ లక్ష్మీ నృసింహా సేవా సమితి తరపున పానకం, మజ్జిగ, మంచి నీటిని వాసవీ మహిళా సంఘం, కుమ్మరవాండ్లపల్లి గ్రామ ప్రజలు భక్తులకు అల్పాహారం సదుపాయం కల్పించారు.శ్రీ వారి గిరిప్రదక్షిణలో మహిళలు , చిన్నా రులు, వృద్ధులు , యువకులు , పట్టణ ప్రజలు పెద్దయెత్తున పాల్గొని ఆ శ్రీ వారి కృపకు పాత్రులు అయ్యారు.ఇదే విధంగా ప్రతినెలా శ్రీ వారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం రోజున గిరి ప్రదక్షిణ ఉంటుందని ప్రతి భక్తుడు పాల్గొనాలని ఆ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆశీస్సులు పొందాలని శ్రీ ఖాద్రీ లక్ష్మీ నృసింహ సేవా సమితి సభ్యులు తెలిపారు.

## షైనింగ్ స్టార్ - 2025 అవార్డులకు ఎంపికైన జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** షైనింగ్ స్టార్– 2025 అవార్డులకు బెలుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు షైనింగ్ స్టార్ అవార్డును, ప్రశంసా పత్రం, మెడల్, రూ.20వేల నగదును బహుమతిగా ఇచ్చి విద్యార్థులను ప్రోత్సహిస్తుంది. ఈ అవార్డుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బెలుగుప్ప విద్యార్థులు పదవ తరగతి పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన వై ఈశ్వరి 574/600 మార్కులు, టి. మధు శ్రీ 569/600 మార్కులు సాధించి ఎంపికయ్యారు. ఈ ఇద్దరు విద్యార్థులకు 9వ తేదీ సోమవారం మధ్యాహ్నం 10 గంటలకు అనంతపురం జిఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో అవార్డుల కార్యక్రమం జరుగుతుందని తెలియజేశారు. మంత్రి, కలెక్టర్ అవార్డుల కార్యక్రమంలో పాల్గొంటారనీ. ఈ ఫంక్షన్ హాజరుకు విద్యార్థులు పాస్ ఫోటో, స్టూడెంట్ ఐడి కార్డ్, బ్యాంకు ఖాతా జిరాక్స్, విద్యార్థులు పాఠశాల యూనిఫాంలో హాజరు కావాల్సి ఉంటుంది. అవార్డును సాధించిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాల కమిటీ చైర్మన్, గ్రామ ప్రజలు అభినందించడం జరిగినది.

## శ్రీ శ్రీనివాస్ విద్యానికేతన్ విద్యార్థులు షైనింగ్ స్టార్ అవార్డులకు ఎంపిక



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న షైనింగ్ స్టార్స్ అవార్డు 2025కు శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ఎందుకు కావడం జరిగింది. ఈ సంవత్సరం జరిగిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు వై లావణ్య, కేబీ పునీత్ కుమార్ నాయక్ షైనింగ్ స్టార్ 2025 అవార్డుకు ఎంపిక కావడం జరిగింది. ఈ విద్యార్థులకు 9వ తేదీ సోమవారం జిల్లా కేంద్రంలో సర్టిఫికెట్స్, మెడల్ తో పాటు రూ.20,000లు నగదును మంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా ప్రోత్సాహకమును అందజేస్తారని తెలిపారు. ఈ విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ వి శ్రీనివాసులు ప్రత్యేకగా అభినందనలు తెలిపారు.

## ముగిసిన వేసవి కంప్యూటర్ శిక్షణ తరగతులు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ లో వేసవి కాలం సెలవు ల్లో శిక్షణ పొందిన 150 మంది విద్యార్థులకు శస్త్ర జూనియర్ కళాశాలలో థియరీ పరీక్షలు నిర్వహించినట్లు సంస్థ డైరెక్టర్ టి జయన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్ష పత్రాలను కళాశాల కరస్పాండెంట్ బి శేఖర్ మరియు గుత్తి బ్రాంచి డైరెక్టర్ అరుణ్ కుమార్ విడుదల చేశారు. ఈ పరీక్షలను గుత్తి బ్రాంచి డైరెక్టర్ అరుణ్ కుమార్ పర్యవేక్షణలో సజావుగా జరిగాయి. పరీక్షలు అనంతపురం సంస్థ డైరెక్టర్ జయన్న మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో ప్రతీ విద్యార్థికి కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి మారుతున్న టెక్నాలజీ పరంగా ప్రతీ ఒక్కరూ సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవరుచుకొని నూతన నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి నిరంతరం ప్రయత్నిస్తూ ఉండాలని తెలిపారు. అదేవిదంగా వేసవి కాలం శిక్షణ తదనంతరం డిగ్రీ, డిప్లొమా, బిటెక్ విద్యార్థులకు మరియు నిరుద్యోగులకు కంప్యూటర్ శిక్షణ ను కొనసాగిస్తూ వారిని స్వయం ఉపాధి వైపు అడుగులు వేయించడం జరుగుతున్నదని గత 19 సంవత్సరాలుగా ఎంతోమంది నిరుద్యోగులు శిక్షణ పొంది వివిధ రంగాలలో స్థిరపడినట్లు జయన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్జామినర్ నరేష్ మరియు సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్పీడ్ బ్రేకర్ తొలగించండి సార్

**స్పీడ్ బ్రేకర్ వలన వర్షం నీరు అంతా మా ఇంటిలోకే..**



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రం దిగువ గేరిలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం పక్కన రోడ్డుపై గల స్పీడ్ బ్రేకర్ ఉండడం వల్ల వర్షపు నీళ్లు, మురికి కాలువ నీళ్లు పోవడానికి ఇబ్బందికరంగా ఉంది. అందువల్ల ఆ నీళ్లు ఇంటి లోపలికి వస్తున్నాయి. ఆ స్పీడ్ బ్రేకర్ ని తొలగించాలని ఆ కాలనీ ప్రజలు కోరుతున్నారు. ఈ విషయాన్ని పంచాయతీ ఆఫీస్ కి పదిసార్లు తెలియజేసిన గాని వారు పట్టించుకోవడం లేదనీ ఆ కాలనీ ప్రజలు తెలిపారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి వర్షం మరియు మురికి నీరు ఇంటిలోకి రాకుండా స్పీడ్ బ్రేకర్ తొలగించే విధంగా చూడాలని ఆ కాలనీవాసులు కోరుతున్నారు.

## విత్తనవేరుశనగ పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాలవ

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ప్రభుత్వం సబ్సిడీ ధరతో అందించే విత్తన వేరుశనగ ను ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు స్థానిక మార్కెట్ కమిటీలో ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటుందని త్వరలోనే రైతు భరోసా రైతుల ఖాతాల్లోకి జమ చేయడం జరుగుతందని తెలిపారు. ముందస్తు వర్షాలు వచ్చిన సందర్భంగా ఖరీఫ్ లో పంటల సాగుకోసం సబ్సిడీ ధరతో విత్తన వేరుశన సరాఫరా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం రైతుమిత్రకు సబ్సిడీ ధరతో మంజూరైన డ్రోన్ యంత్రాన్ని ఆయన అందజేశారు. ఏడీఏ లక్ష్మానాయక్ మాట్లాడుతూ రాయదుర్గం నియోజకవర్గానికి 10,200 క్వింటాళ్లు మంజూరు అయినట్లు తెలిపారు. అందులో బొమ్మనహాళ్ మండలానికి 500 క్వి. డి.హీరేహాళ్ మండలానికి 1,700 క్వింటాళ్లు, గుమ్మగట్టకు 3వేల క్వింటాళ్లు, కణేకల్లు మండలానికి 2వేల క్వింటాళ్లు, రాయదుర్గం మండలానికి 3వేల క్వింటాళ్లు మంజూరయ్యాయని తెలిపారు. అందులో ఇప్పటి వరకు 5,260.2 క్వింటాళ్లు వచ్చినట్లు తెలిపారు. వేరుశనగ కావాల్సిన రైతులు మీ పరిధిలోని రైతు



సేవాకేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే రాయదుర్గం మండలంలోని గ్రామదట్ల గ్రామం రైతు మిత్ర గ్రూప్ కు డ్రోన్ యంత్రం మంజూరు అయిందని, మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చేర్మెన్ ఉండాల హనుమంతరెడ్డి, వైస్ చేర్మెన్ దానవేంద్ర రాయదుర్గం మండల కన్వీనర్ ఎమ్మారెఫ్ హనుమంతు, రాయదుర్గం, గుమ్మగట్ట మండల వ్యవసాయాధికారులు మహేంద్ర, నిర్మల్ కుమార్, రైతు సేవాకేంద్రాల సిబ్బందితో పాటు రైతులు పాల్గొన్నారు.

## వేశ్యల రాజధానిగా అమరావతిని ఆపాదించడం దుర్మార్గం

**-సాక్షి ప్రసారాలు తక్షణం నిలిపివేయాలి**
**- తెదేపా మహిళా విభాగం డిమాండ్**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** యావత్ ప్రపంచం రాజధాని అమరావతి వైపు చూసి గర్వించేలా ప్రధాని నరేంద్ర మోడీ ప్రోత్సాహంతో, ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాజధాని పనులు ఉరకలెత్తుతుంటే, ఓర్చుకోలేని పాత్రికేయ సైకోలు కృష్ణంరాజు, కొమ్మినేని శ్రీనివాసరావు వేశ్యల రాజధాని అని అమరావతిని ఆపాదించడం క్షమించరాని నేరమని, మహిళలను అవమానించడమేనని మాజీ ఎంపీపీ సుంకు రత్నమ్మ, తెలుగు మహిళలు అచ్చుకట్ల రబియా, ఎంపీటీసీ గంగమ్మ, తొలిసమ్మ విమర్శించారు. పాత్రికేయుల వ్యాఖ్యల్ని నిరసిస్తూ స్థానిక తెదేపా కార్యాలయంలో ఆదివారం తెలుగు మహిళలు సాక్షి పత్రిక ప్రతులు దహనం చేశారు. తెదేపా మండల కన్వీనర్ విజయభాస్కర్, వజ్రకరూర్ మండల కన్వీనర్ నూతేటి వెంకటేశులు, మాజీ వైస్ ఎంపీపీ పెద్దకోట్ల రాజేష్, మాజీ సర్పంచ్ ఎర్రగుంట్ల వెంకటేష్ తో కలిసి తెలుగు మహిళలు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజధాని అమరావతి అభివృద్ధిని ఓర్చుకోలేక మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్, వైకాపా వాళ్లు విష ప్రచారానికి తెరతీశారని మండిపడ్డారు. అమరావతిని వేశ్యల రాజధానిగా తీవ్రమైన వ్యాఖ్యలు చేసిన సాక్షి సైకోలకు తెలుగు రాష్ట్రాల్లో ఉండే హక్కు లేదని, రాష్ట్రం నుంచి వారిని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. సాక్షి టీవీలో రాజధాని మహిళలపై చేసిన అనుచిత వ్యాఖ్యలను భారతీ రెడ్డి కండించకపోవడం అమానుషమని, తప్పుడు వ్యాఖ్యలు చేసిన వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని నినదించారు. కన్నతల్లిని, సొంత చెల్లిని



తరిమేసిన వ్యక్తికి మహిళల పట్ల గౌరవం లేదని, అమరావతి మహిళల ఉసురు తగిలే వైకాపా 11 స్థానాలకు పడిపోయిందని, భవిష్యత్తులో ఇలాంటి చర్యలు పునరావృతమైతే ఆ పార్టీకి పుట్టగతులుండవని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని వేశ్యల రాజధాని అంటూ సాక్షి టీవీ చర్చలో వ్యాఖ్యలు చేసిన కృష్ణంరాజు వాటిని సమర్పించుకోవడం బాధాకరమని, కృష్ణంరాజు తన వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకొని రాష్ట్ర మహిళలకు క్షమాపణ చెప్పాలని, లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని తెలుగు మహిళలు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు నింబగల్లు సిద్ధప్ప, శంకర సుదర్శన్, రఘు రాములు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## తమ్మడేపల్లిలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం

**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తమ్మడేపల్లి గ్రామ రైతు సేవా కేంద్రం నందు మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ రంగంలో అధిక మోతాదు లో ఉపయోగించే ఎరువులు, పురుగు మందులకు స్వస్తి చెప్పి, పంటల సాగులో రైతులు వైవిధ్యతను ప్రోత్సహించాలని కృషి విజ్ఞాన కేంద్రం, కళ్యాణదుర్గం శాస్త్రవేత్త మల్లికార్జున తమ్మడేపల్లి రైతులకు వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం వ్యవసాయ పథకాల పై సమాచారం, నూతన పద్ధతులు, వంగడాల విషయాలు డ్రోన్ స్ప్రేయింగ్ తదితర అంశాల పై పాల్గొంటున్నారని వారు తెలియజేశారు. వేరుశెనగ, మొక్కజొన్న, రాగి, ప్రతి పంట సాగుకు ముందు పచ్చి రొట్ట ఎరువులు వేయడం ద్వారా భూసారం పెరుగుతుందని, అనంతరం భూసార పరీక్ష పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్నిగ్రామ, మండల, జిల్లా స్థాయిలలో ప్రతి రోజు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ బాలాజీ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్ర సిబ్బంది రమ్య, శంకర్ గౌడ్, జడ్పీఎన్ఎఫ్ సిబ్బంది, మరియు గ్రామ సర్పంచు గిరిజమ్మ సదానంద గౌడ్, కెవికె కళ్యాణదుర్గం శాస్త్రీయ సలహా మండలి సభ్యులు మంజునాథ్ గారు, మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి గారు, మడకశిర మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ విరుపాక్షప్ప గారు,గ్రామ రైతులు హాజరు అయ్యారు.

## ఆత్మహత్య ప్రయత్నం చేసిన కుటుంబాన్ని రక్షించిన పోలీసులు

**పోలీస్ సిబ్బందిని అభినందించిన సీఐ కౌలుట్లయ్య**



**శింగనమల,మేజర్ న్యూస్** :శింగనమల మండలం మరువ కొమ్మ సమీపంలో శ్రీరంగరాయల చెరువులో పడి తన ముగ్గురు పిల్లలతో సహా చెరువులో దూకి ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించారు.విషయం తెలుసుకున్న శింగనమల ఎస్సై విజయ్ కుమార్ ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బంది హుటాహుటిన చెరువు వద్దకు వెళ్ళి వారిని కాపాడారు.వివరాలోకి వెళితే బోయ అరుణ భర్త మల్లికార్జున కాచిగూడ హైదరాబాద్ కుటుంబ సమస్యలతో తన ముగ్గురు పిల్లలు 8ఏండ్ల లోహిత,6ఏండ్ల జస్వంత్ ,4ఏండ్ల త్రినయని లతో కలిసి చెరువులో పడి ఆత్మహత్య ప్రయత్నం చేశారు. అక్కడ చేపలు అమ్మే వారి సమాచారంతో శింగనమల పోలీస్ సిబ్బంది అశ్వర్థ్ ,రామాంజనేయులు, గంగాధర్, రాజశేఖర్ లు వారిని రక్షించడంతో పాటు అరుణ అన్న భరత్ కి అప్పగించి వారి ఇంటికి పంపించినట్లు తెలియజేశారు. పోలీస్ సిబ్బందిని శింగనమల సీఐ కౌలుట్లయ్య అభినందించడం జరిగింది.

## ఘనంగా అశ్వర్థ కట్ట నాగుల ప్రతిష్ట



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం ఆటోనగర్ నందు నూతనంగా అశ్వర్థ కట్ట నాగుల ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా ఆదివారం నిర్వహించారు. కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సెంట్రల్ సీడ్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ సనాతన ధర్మం ప్రకారం మృగశిర కార్తె నాడు రైతు వేసవికాలం అనంతరం తొలిసారిగా నాగులు పట్టి విత్తనాలు జల్లే పరమ పవిత్రమైనటువంటి ఈ రోజున ఆటోనగర్ నందు నూతనంగా నాగుల ప్రతిష్ట, అశ్వర్థ కట్ట ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషకరమని తెలియజేశారు. అనంతరం వచ్చిన భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శంకరప్ప, లక్ష్మయ్య, శ్రీనివాసులు, వెంకటరాములు, లింగారెడ్డి, రమేష్, రవికుమార్, డాలేశ్వర్, ఈశ్వరప్ప, నాగేష్, నాగేంద్ర, శ్రీనివాసులు, గజేంద్ర, హనుమంతప్ప, శివప్ప, శారదమ్మ, ఉష, నాగరాజు, చంద్ర, నారాయణప్ప, రామకృష్ణ, లక్ష్మీనారాయణ, నాగరాజు మరియు పెద్ద ఎత్తున స్థానిక భక్తాదులు పాల్గొన్నారు.

## పిసిసి అధ్యక్షురాలు షర్మిలరెడ్డి పుట్టపర్తి పర్యటన విజయవంతం చేయండి

### - డిసిసి అధ్యక్షులు ఎంహెచ్ ఇనాయతుల్లా



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : ఏపీ కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షురాలు షర్మిలరెడ్డి జిల్లాల పర్యటనలో భాగంగా ఈ నెల 10న శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రంలోని పుట్టపర్తికి విచ్చేస్తున్న సందర్భంగా ఆమె పర్యటనను విజయవంతం చేయాలని డిసిసి జిల్లా అధ్యక్షులు ఎం.హెచ్ ఇనాయతుల్లా ఒక ప్రకటనలో కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలనే ఉద్దేశంతో షర్మిలరెడ్డి పుట్టపర్తి పర్యటనకు విచ్చేస్తున్నట్లు డిసిసి అధ్యక్షులు తెలిపారు. పుట్టపర్తి సాయి ఆరామం ఫంక్షన్ హాల్ నందు జరుగబోయే సమావేశానికి కాంగ్రెస్ పార్టీ బిసి జిల్లా మహిళా అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, అసంఘటిత కార్మిక అధ్యక్షులు, అసంఘటిత కార్మిక రాష్ట్ర కార్యదర్శి, మైనార్టీ సెల్ అధ్యక్షులు, మండలాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాలలో పనిచేస్తున్న నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు తరలి వచ్చి షర్మిలరెడ్డి పర్యటన దిగ్విజయం చేయాలని డిసిసి అధ్యక్షులు ఎం.హెచ్ ఇనాయతుల్లా పేర్కొన్నారు.

## అభిమానుల అభినందన సన్మాన సభకు తరలిరండి

### - అఖిల భారత నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం పిలుపు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం ఎమ్మెల్యే పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ జన్మదినం సందర్భంగా ఈ నెల పదిన మంగళవారం హైదరాబాదులో కొమరం భీం ఆదివాసి భవన్, బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ మెయిన్ గేట్ పక్కన ఉదయం 9 గంటలకు వైభవంగా జన్మదిన వేడుకలు అఖిల భారత నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆల్ ఇండియా ఎన్.బి.కె ఫ్యాన్స్ కన్వీనర్లు హిందూపురం నంబూరీ సతీష్, జీఎల్ శ్రీధర్, బి బిజీ తిలక్, ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఏపీ, తెలంగాణ ఇతర రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున నందమూరి అభిమాన కుటుంబ సభ్యులు, ప్రతి ఒక్కరూ హాజరుకావాలని కోరారు.

## అనంతపురం నగరంలో మిస్సయిన ఐదుగురు చిన్నారులను అప్పగించిన పోలీసులు

అనంతపురంక్రైమ్,మేజర్ న్యూస్ : బసవ తారకం కాలనీకి చెందిన లక్ష్మిదేవి తన 9 సంవత్సరాల కూతురు లాస్య కన్పించడం లేదని అనంతపురం రూరల్ పోలీసు స్టేషన్ లో ఆదివారం మధ్యహ్నం ఫిర్యాదు చేసింది. సి.ఐ శేఖర్ తన ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. చిన్నారి కోసం వెదికేందుకు మొదలు పెట్టిన పోలీసులకు మరో నలుగురుమధు,ప్రభు, సుధీర్ , కుట్టీ లు మిస్సయినట్లు గుర్తించారు. వీరందరి కోసం గాలింపు చర్యలు చేపట్టి గంట వ్యవధిలో వెతికి పట్టుకున్నారు. ఈ ఐదుగురు చిన్నారులను వారి తల్లిదండ్రులకు సి.ఐ శేఖర్ అప్పగించారు.



## వైభవంగా బసవేశ్వరుని విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

### - జగత్ జ్యోతి బసవేశ్వరుని వచనాలు ఆచరణీయం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మహనీయులు జగజ్ జ్యోతి బసవేశ్వరుని ధర్మ మార్గాలు, వచనాలు ఆచరణీయమని గవి మఠం ఉత్తరాధికారి డాక్టర్ శ్రీ కరి బసవ రాజేంద్ర స్వామి తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని విడపనకల్ మండలం ఉండ బండ గ్రామంలో మహాత్మా శ్రీ బసవేశ్వరుని విగ్రహ ప్రతిష్ట మహో త్సవం ఉత్తరాధికారి డాక్టర్ శ్రీ కరిబసవ రాజేంద్ర స్వాముల పర్యవేక్షణలో ఆదివారం ఉదయం వేద మంత్రోక్షరణల నడుమ వేడుకగా నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్టాపన దైవిక కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగణహళ్లి స్వాములు శ్రీ కుమారస్వామి, శ్రీ శరణు స్వామి, శ్రీ మహంతి స్వామి, విగ్రహ శిల్పి సందీప్ కుమార్, నియోజకవర్గ వీరశైవ సంక్షేమ సమాజం అధ్యక్షులు పి నాగన్న గౌడ్ హాజరయ్యారు. కార్యక్రమానికి హాజరైన అతిథులు బసవేశ్వరుని ధర్మ మార్గాల పట్ల మార్గ నిర్దేశం చేశారు. జగజ్ జ్యోతి బసవేశ్వరుని వచనాలు, మహనీయులు పాటించిన వీరశైవ ధర్మాన్ని ఇప్పటి



తరంవారు కూడా ఆచరించినప్పుడే వీరశైవ ధర్మాన్ని కాపాడిన వారమవుతామని సూచించారు. నియోజకవర్గంలో మొట్టమొదటిసారి ఉండబండ గ్రామంలో జంగమ లింగాయత్ సమాజం వారు ఇంతటి పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించి ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఈ గ్రామం మీద ఆ బసవేశ్వరుని కృప కరుణ కటాక్షాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఉద్ఘాటించారు. విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా వీరశైవ, లింగాయత్ సమాజం ప్రతినిధులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో విగ్రహ కమిటీ సభ్యులు వినోద్ కుమార్, భరత్ కుమార్, మహేంద్ర, నాగేంద్ర స్వామి, బండే గౌడ, శివకుమార్, వీరభద్ర గౌడ్, నియోజకవర్గ వీరశైవ సంక్షేమ సంఘం సభ్యులు చీకులగురికి బొజ్జప్ప, ప్యాపిలి సత్యనారాయణ, మోపిడి చంద్ర, ఉపాధ్యాయులు లోకేష్, పాటిల్ నిరంజన్ గౌడ్ గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## రాయదుర్గాన్ని అభివృద్ధికి చిరునామాగా మారుస్తా

### - అధికారం అలంకారం కాదు.. బాధ్యత అని నిరూపిద్దాం

### - వ్యవసాయ మార్కెట్ యార్డ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార సభలో ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం ప్రజలు నాపై నమ్మకంతో జిల్లాలోనే అత్యధిక మెజార్టీతో గెలిపించారు. ప్రజలిచ్చిన అధికారం అలంకారం కాదని, బాధ్యత అని నిరూపించడానికి మీ అందరి సహకారంతో రాయదుర్గం నియోజకవర్గాన్ని అభివృద్ధికి చిరునామాగా మారుస్తానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీలో సెక్రెటరీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో చేపట్టిన నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారానికి ఆయనతోపాటు టీడీపీ జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్, అనంతపురం, కడప, కర్నూలు జిల్లాల బీజేపీ అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, అంకాశ్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తొలుత స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం నూతన కార్యవర్గం తో ప్రమాణం చేయించారు. అధ్యక్షులుగా ఉండాల హనుమంతరెడ్డి, ఉపాధ్యక్షులుగా దానవేంద్ర, డైరెక్టర్లుగా తులసి, అంపమ్మ, నిర్మల, భారతి, సాలిబాయి, విశాలాక్షి, లావణ్య, రఘునాథ్, తిమ్మారెడ్డి, హనుమంతు, ఆనంద్, చాంద్ భాష తో మార్కెట్ కమిటీ సెక్రటరీ శ్రీనివాసులు ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైకాపా పాలనలో మితిమీరిన అప్పులతో అప్పుల ఊబిలో కూరుకుపోయిన రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆహరహం శ్రమించి గాడిలో పెడుతున్నారని తెలిపారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో గ్రామీణ వ్యవస్థ బలోపేతం దిశగా అడుగులు పడుతున్నాయన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత చంద్రబాబు , విద్యాశాఖ మంత్రి లోకేష్ విద్యావ్యవస్థ లో సమూల మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. డీస్సీ ద్వారా ఉద్యోగాలు భర్తీ చేయడానికి నిరుద్యోగ యువత పరీక్షలు రాస్తున్నరాని తెలిపారు. రాయదుర్గం అభివృద్ధిలో కూడా ముఖ్యమంత్రి తనవంతు సహకారం అందిస్తున్నారన్నారు. రైతులను ఆదుకోవడానికి రూ.35 కోట్లతో హెచ్చెల్సీ ఆధునిక పనులు జరుగుతున్నాయన్నారు. జీడిపల్లి రిజర్వాయర్ నుండి బీటీపీ కి కృష్ణాజలాలు తెచ్చి తీరుతామని హామీ ఇచ్చారు. అలాగే ఆవులదట్ల, మాల్యం ఉపకాల్వల ద్వారా వేలాది ఎకరాలు సాగులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన



తెలిపారు. రాయదుర్గం పట్టణంలో అనంతపురం రోడ్డు, కణేకల్లు రోడ్డులో ఆగిపోయిన రైల్వే ఓవర్ బ్రిడ్జిల పనులు పూర్తి చేయాలని రైల్వేశాఖ అధికారులతో చర్చించినట్లు తెలిపారు. ఆగిపోయిన జలజీవన్ మిషన్ పథకాన్ని రాయదుర్గానికి ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరగా అందుకు ఆయన సమ్మతించారన్నారు. ఆ పథకం ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందిస్తామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఇప్పటికే 70 శాతం నెరవేర్చినట్లు టీడీపీ జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్ అన్నారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు న్యాయం జరుగుతుందని, కావున ప్రతి ఒక్కరూ పార్టీ కోసం కష్టపడాలని తెలిపారు. ఎమ్మెల్యే కాలవ నేతృత్వంలో వచ్చే స్థానిక ఎన్నికల్లో విజయఢంకా మోగించడానికి ప్రతి ఒక్కరూ సమాయత్తం కావాలని సూచించారు. ఎమ్మెల్యే కాలవ శీనన్న తనపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను తూ.చ. తప్పకుండా నెరవేరుస్తానని వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన అధ్యక్షుడు ఉండాల హనుమంత రెడ్డి తెలిపారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎమ్మెల్యే తో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బీజేపీ, జనసేన నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువనాయకుడు కాలవ భరత్, జనసేన సమన్వయకర్త కె.మంజునాథ. మాజీ కమిటీ చేర్మెన్లు చంద్రహాస్, మల్లికార్జున, పాటిల్ అజయ్, సదాశివారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చేర్మెన్లు నల్లపూల వెంకటేశులు, కడ్డిపుడి మాబు, ఆర్యవైశ్య రాష్ట్ర కమిటీ డైరెక్టర్ నాగల్లి రాజు, చేనేత కార్పొరేషన్ డైరెక్టర్ పొరాళు పురుషోత్తం, గార్మెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు టంకశాల హనుమంతు, కౌన్సిలర్లు ప్రశాంతి, జ్యోతి, పద్మజ, మండల కన్వీనర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్లు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దన్న స్వామి పూజోత్సవం



నల్లమాడ ,మేజర్ న్యూస్ : మండలంలోని బొగ్గల పల్లి గ్రామంలో వెలసిన పెద్దన్న స్వామి దేవాలయంలో పూజా కార్యక్రమం ఆదివారం బసెట్టి కుల వంశస్థుల ఆరాధ్య దైవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నే స్వామి వారికి నూతన వస్త్రాలను సమర్పించి పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఉదయం



నుంచి మధ్యాహ్నం వరకు పూజా కార్యక్రమంలో వేద పండితులు స్వామి వారికి వేదమంత్రోచ్ఛారణలతో పూజా కార్యక్రమం నిర్వహించారు. తమ ఇంటి దైవం పూజా కార్యక్ర మంలో బసెట్టి కుల వంశస్థులు పాల్గొని స్వామి వారికి పూలు పండ్లు నైవేద్యం సమర్పించి ,101 టెంకాయ సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమం లో బసెట్టి కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు.

## నేడు మండల కేంద్రాల్లో యోగాంధ్ర ర్యాలీలు..



పుట్టపర్తి. మేజర్ న్యూస్:అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా సోమవారం ఉదయం 8:30 జిల్లాలో అన్ని సచివాలయం, అన్ని మండలాల యందు యోగంధ్ర మహా ర్యాలీ నిర్వహిచాలని డిఆర్డిఏ పిడి నరసయ్య పేర్కొన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి సమీపంలోని "సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నుండి వై జంక్షన్ వరకు" జిల్లా స్థాయి మాస్ ర్యాలీ కార్యక్రమము జరుగుతుందన్నారు. ర్యాలీలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు పాల్గొని జయప్రదం కోరారు. అదేవిధంగా మండల స్థాయిలో నిర్వహించిన యోగా కాంపీటీషన్లలో గెలుపొందిన అభ్యర్థులకు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం వరకు జిల్లా స్థాయిలో యోగా కాంపీటీషన్లు పుట్టపర్తి లోని చిత్రావతి రోడ్డు నందు నిర్వహించబడునని,ఈ కాంపీటీషన్లకు సంబందించి సాంఘిక సంక్షేమ అధికారి శివరంగ ప్రసాద్ నోడల్ అధికారిగా వ్యవహరిస్తారన్నారు. జిల్లాఅధికారులు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని 'మాస్ ర్యాలీని' 'జిల్లా స్థాయి యోగా కాంపీటీషన్ల'ను విజయవంతం చేయాలన్నారు.

## మండల వ్యాప్తంగా అక్రమ మట్టి రవాణా

పరిగి మేజర్ న్యూస్:మండలంలోని పరిగి పలు ప్రాంతాలు మట్టి అక్రమార్కులకు అడ్డాగా మారాయి. పగటి పూటే వేళల్లో సాగునీటి చెరువుల నుంచి మట్టిని అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుంచి ప్రజా ప్రతినిధులు పేరు చెప్పుకొని దర్జాగా మట్టి తరలిస్తున్నారు. మండలంలో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా మాట్లాడాల్సిన నాయకులు అక్రమ మట్టి తరలించే వ్యాపారస్తులకు అండగా నిలుస్తున్నారు.చెరువు తవ్వాలంటే మత్స్యశాఖ అనుమతి ఉండాలి. మట్టిని తరలించాలంటే గనులశాఖ అనుమతి ఇవ్వాలి. వ్యవసాయ భూమిని పూడ్చాలంటే రెవెన్యూశాఖకి పన్ను చెల్లించి అనుమతి తీసుకోవాలి. కాని క్షేత్రస్థాయిలో ఇవేమీ జరగడం లేదు. నిబంధనలు గాల్లో కలిసిపోతున్నాయి. సహకరిస్తున్న కొందరు ప్రభుత్వ ఉద్యోగుల జేబులు నిండుతున్నాయి. ఫలితంగా మట్టి మాఫియా అడ్డూ అదుపూ లేకుండా చెలరేగిపోతోంది. పన్నుల రూపంలో ప్రజలు చెల్లించే సొమ్మును అధికారులు జీతాలు తీసుకుంటూ కొంతమంది స్వార్థపరులకు అనుకూలంగా ఉంటున్నారు. పార్టీకి చెడ్డ పేరు వస్తుందన్న ఆలోచన కూడా లేకుండా మట్టి తరలించే వారికి పూర్తి స్థాయిలో మండలన్నీ తన గుప్పెట్లో ఉంచుకున్న ఒకే ఒక నాయకుడు అక్రమార్కులకు అండగా నిలుస్తున్నాడు.

## విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



తనకల్లు, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని చీకటిమానిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవాల యం, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఆది వారం కదిరి శాసన సభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ములకలచెరువు కేజీ ఎన్ ఫంక్షన్ హాల్ లో తనకల్లు మండల మాజీ మండల కన్వీనర్ రాజారెడ్డి కుమార్తె వివాహ నిశ్చితార్థం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ శంకర్ నాయుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఈశ్వర్ రెడ్డి, బాగేపల్లి చలపతి, కోటిరెడ్డి, ఆనంద్ రెడ్డి, రవీంద్రారెడ్డి, బుగిడే గోవిందు తెలుగు యువత మండల అధ్యక్షుడు కావడి ప్రవీణ్ కుమార్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ సోంపాలెం నాగభూషణం, తెలుగుదేశం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిందితులను తక్షణం అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి...



శింగనమల,మేజర్ న్యూస్ :శ్రీ సత్య సాయి జిల్లా రామగిరి మండలం ఏడుగుర్రాలపల్లికి చెందిన 9 తరగతి ఏస్సీ విద్యార్థినిని దాదాపు 12 మంది యువకులు బలవంతంగా అత్యాచారం చేసి గర్భవతిని చేసిన దారుణ సంఘటనకు బాధ్యులైన నిందితులపై ఫోక్సో కేసు నమోదుచేసి, తక్షణం అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని ఏమ్మార్పీయస్ నాయకులు చిన్నజలాలపురం ఓబులేష్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోషులు పట్టుకొని వెంటనే కఠినంగా శిక్షించాలని,బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని తెలియజేశారు.

# ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ బదిలీ

- అవినీతి అక్రమాలే ప్రధాన కారణం - వైద్యాధికారులు ఉద్యోగుల వేధింపులతో తీవ్ర ఆరోపణలు
- మెస్ బిల్లుల వ్యవహారంలో తీవ్ర విమర్శలు - సీరియస్‌గా పరిగణించిన ఉన్నతాధికారులు
- ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ కడపకు బదిలీ
- "సూర్య" వరుస కథనాలతో అధికారుల స్పందన




**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మాణిక్యరావు ను ఉన్నతాధికారులు బదిలీ చేస్తూ ఆదివారం ఉత్తర్వులను అందించారు. గత నెలలో ప్రభుత్వ మెడికల్ కళాశాలకు అనుబంధంగా కొనసాగుతున్న హాస్టల్ వ్యవహారంలో అక్రమాలు అవినీతి చోటు చేసుకున్న నేపథ్యంలో పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపించాయి. ఈ నేపథ్యంలో ఒక్కొక్కటిగా ఆయన చేసిన వరుస అంశాలు పెద్ద ఎత్తున నేటి దినపత్రిక సూర్య కథనాలను ప్రచురించింది. దీంతో ఏకంగా కళాశాల వద్ద విద్యార్థి సంఘం నాయకులు నిరసనలు చేసేంతవరకు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశం అయిన నేపథ్యంలో రాష్ట్ర ఉన్నతాధికారులు ప్రభుత్వ మెడికల్ కళాశాలను సందర్శించారు. ఏకంగా అక్కడ విధులు నిర్వహిస్తున్న వైద్యాధికారులతో పాటుగా ఉద్యోగులు సిబ్బంది ఇతర సిబ్బందితో పెద్ద ఎత్తున వారు ప్రత్యేకంగా సమావేశాలను నిర్వహించారు. జరిగిన అంశానికి సంబంధించి సమగ్ర నివేదికలను వారి నుంచే స్వీకరించారు.

కనీసం ఈ వ్యవహారంలో గుట్టుచప్పుడు కాకుండా వ్యవహరించిన తీరుపై ఉన్నతాధికారులు సైతం వరుసగా ప్రశ్నలను సంధించారు. వాటికి సంబంధించి ఎలాంటి సమాధానం చెప్పలేని దౌర్భాగ్యమైన పరిస్థితిలో ప్రిన్సిపల్ ఉండడంతో ఏకంగా మొత్తం వ్యవహారాన్ని చెక్కబెట్టేందుకు ఆయన అందరిని ఇందులో భాగస్వామ్యాలు చేసి నిధుల గోల్మాల్ వ్యవహారంలో కీలకంగా వ్యవహరించారని పూర్తిస్థాయిలో అవగాహనకు వచ్చిన ఉన్నతాధికారులు ఆయనను అనంతపురం ప్రభుత్వ మెడికల్ కళాశాల నుంచి ఒంగోలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి బదిలీ చేస్తూ ఉత్తర్వులను అందించారు. అనంతపురం ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ గా కేవీవీ సత్యనారాయణ ను నియమిస్తూ ఉత్తర్వులు అందించారు.

### వాస్తవాల నేపథ్యంలోనే బదిలీ..

ప్రభుత్వ మెడికల్ కళాశాలలో జరిగిన అవినీతి అక్రమాలు వెలికి తీసేందుకు నేటి దినపత్రిక సూర్య వరుస కథనాలను ప్రచురించింది. వాటిలో భాగంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులతో పాటుగా, అక్కడ విధులు నిర్వహిస్తున్న వైద్యాధికారులు సైతం ఆయనపై బహిరంగంగానే అనేక ఆరోపణలు చేశారు. వాటిలో భాగంగా ఆయన అన్నీ వర్గాల వారిని ఇబ్బందులకు గురి చెయ్యడమే కాకుండా తాను చేస్తున్న అక్రమాలను బయటకు చెబితే వారిని అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తానని అక్కడ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల పిల్లలను సైతం తన చేతిలో ఉన్న ఆయుధంతో వారిని తప్పనిసరిగా ఫెయిల్ చేసి వారి జీవితాలను నాశనం చేస్తానని హెచ్చరించారు. ఈ వ్యవహారంలో సూర్య ఎలాంటి వెనుకడుగు వేయకుండా ఆయన చేసిన ప్రతి ఒక్క అవినీతి అక్రమాలపై కథనాలను ప్రచురించి ఇటు విద్యార్థుల పక్షాన, అటు ఉద్యోగుల పక్షాన నిలబడి ఏకంగా ఆయనను బదిలీ చేసే వరకు అత్యంత కీలకంగా వ్యవహరించినందుకు అనేకమంది సూర్య దినపత్రికకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

### అసలు దొంగలు బయటకు వచ్చేనా?

ప్రభుత్వ మెడికల్ కళాశాలకు సంబంధించి మెస్ బిల్లుల అవకతవకల విషయంలో అత్యంత కీలకంగా వ్యవహరించిన ప్రిన్సిపల్ బదిలీ


సూర్య
17 May 2025 - Page 1
మాకొద్దు..
సూర్య
మెడికల్ కళాశాలలో
మెస్ బిల్లుల

కావడంతో ప్రస్తుతం అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్న వారి పరిస్థితి ఏమిటని ప్రస్తుతం లేవనెత్తుతున్న ప్రశ్న. ఈ అంశంలో ఇప్పటికైనా మొత్తం డబ్బుల వ్యవహారంలో కీలకంగా వ్యవహరించిన వారు నోరు తెరిచి అవకతవకలకు గురైన మొత్తం డబ్బులు చెల్లిస్తారా లేక ఈ వ్యవహారం కథ కంచికి మనం ఇంటికి అనే పరిస్థితి నెలకొంటుందా అనేది వేచి చూద్దాం.

### ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ బదిలీ

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు ను కడప కు బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులను అందించారు. ఆయన కడప నుంచి బదిలీ అయి అనంతపురం కు వచ్చారు. తిరిగి ఆయనను కడపకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు అందించడం తీవ్ర చర్చిని అంశంగా మారింది.

# తహశీల్దార్‌కు బిట్ కాయిన్స్ ఉచ్చు!?

**మొదటి పేజీ తరువాయి**



వీటిపై విచారణ కూడా జరుగుతున్న తరుణంలో బాధితులు బాహ్య ప్రపంచం లోకి రాని కారణంగా కేసు నమోదు కావడం లేదు అని తెలిసింది. ఇదిలా ఉంటే మరి కొందరు ఆ తహసిల్దార్ భర్తకు సంబంధించిన బాధితులు తమకు మేజర్ న్యూస్ తో పాటు పోలీసులు అండగా ఉంటే మొత్తం వివరాలు బహిర్గతం చేస్తామని చెబుతున్నారు. నిజాయితీ నిజాయితీ అని చెప్పుకుంటూనే ప్రభుత్వ భూములు కబ్జాకోరలకు శింగనమల నియోజకవర్గం నార్పల మండలానికి చెందిన ఆ తహసిల్దార్ నోటి వెంట వచ్చే ఒకే పదం తాను నిజాయితీ.. తాను నిజాయితీ పరురాలు అని చెప్పుకుంటుంది. అలా అని ఆమె కళ్ళ ముందే ప్రభుత్వ భూములు, వంక పోరంబోకు స్థలాలు కబ్జా అవుతున్న చూస్తూ ఉంటారట. కొన్ని చోట్ల లేని భూములు కూడా ఉన్నట్లుగా ఆన్లైన్లో రికార్డ్ చేస్తూ పిల్లి కళ్ళు మూసుకొని పాలు తాగుతున్న చందంగా తాను నిజాయితీ తాను నిజాయితీ అని చెప్పుకోవడం వెనుక ఆంతర్యం అవగతం కాక ఆ మండల ప్రజలు అవాక్కవుతున్నారనీ తెలిసింది.


సూర్య
10 May 2025 - Page 4
రూ.కోట్లు విలువైన...
పంచాయతీ స్థలం హాం ఫట్

ఉదాహరణకు నార్పల నగర నడి బొడ్డున , బస్టాండ్ సమీపంలోని కూతలేరు బ్రిడ్జి కి అనుకొని ఉన్న వంక పరివాహాక ప్రాంతాలను సైతం కబ్జా రాయళ్ళు ఆక్రమిస్తున్న తహసిల్దార్ చూస్తూ ఉండడం పై పలువురు ప్రజానీకం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయంపై కూటమి ప్రభుత్వానికి చెందిన ఆ ప్రాంతపు పలువురు పాలకులు, మేజర్ న్యూస్ తహసీల్దారును వివరణ కోరగా నియోజకవర్గ ముఖ్య పాలకుల ఒత్తిడి తనపై ఉందని , అందువల్లే కళ్ళముందే కబ్జా అవుతున్న ఏమి చేయలేకపోతున్నామని చెబుతుండడం గమనార్హం. ఇదే కాకుండా నార్పల మండల పరిధిలోని గూగుడు ప్రాంతంలో కొందరు వ్యక్తులకు ఉన్న భూమి కన్నా అదనంగా మరింత భూమి ఉన్నట్లుగా ఆన్లైన్ చేసిందని వినికిడి. ఇలా మండల పరిధిలో ఉన్నవి లేనట్లుగా లేనివి ఉన్నట్లుగా రికార్డులకు ఎక్కిస్తూ, ప్రభుత్వ భూములు ఆక్రమిస్తున్న వారి పై చర్యలు తీసుకోకుండా నియోజకవర్గ ముఖ్యపాలకులపై నెట్టి వేస్తూ ఉండడాన్ని స్థానిక ప్రజల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

# ప్రతి ఒక్కరూ యోగాను అలవాటుగా మార్చుకోవాలి

**-యోగాంధ్ర కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ప్రస్తుత సమాజంలో రోజురోజుకు మనం తినే కలుషిత ఆహారం వలన రోగాలు పెరిగిపోతున్న తరుణంలో యోగాతో మంచి ఆరోగ్యం సాధించవచ్చని పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన ఆదేశాల మేరకు యోగాంధ్ర కార్యక్రమాన్ని గోరంట్ల పట్టణంలోని మాధవరాయ దేవస్థానం ఆవరణంలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆదివారం నిర్వహించిన యోగ్రాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్డీవో సువర్ణ పాల్గొని ప్రజలకు యోగ పై మరింత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ యోగాను అలవాటుగా మార్చుకోవాలని, అప్పుడే రోగాల బారి నుండి మనం బయట పడే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు సురేష్ కుమార్ యోగా ఆసనాలు చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ సరోజ నాగే నాయక్, కార్యదర్శి సుబ్రమణ్యం, సంజయ్ కుమార్ నాయక్, విఆర్ఓ లు అశోక్ కుమార్, అనిల్ కుమార్, ప్రవీణ్ కుమార్, ఐసిడిఎస్ సూపర్ వైజర్ నాగరాణితో పాటు ఎస్పీవియం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భక్తవత్సలంతో పాటు అంగన్వాడీ సిబ్బంది, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్‌కు ఎంపికైన పాలసముద్రం ఉన్నత పాఠశాల విద్యార్థులు





**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలంలోని పాలసముద్రం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అయిన కే భవిత, జి సానియా 2024 ఎన్ ఎం ఎం ఎస్ పరీక్షలో అద్భుత ప్రతిభ చూపి ఏటా రూ.12000లు ప్రకారం 4 సంవత్సరాలు ఉపకార వేతనం అందించే ఎన్ ఎం ఎం ఎస్ కు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను, శిక్షణ ఇచ్చి ప్రోత్సహించిన కుంచం రాధారమణ, ఈశ్వరప్ప, ఇందిరారమణి మరియు ఇతర ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయులు మంజుల, నూతన ప్రధానోపాధ్యాయులు రామంజులు ప్రశంసించారు. పిల్లల ఎంపికకు కృషి చేసిన ఉపాధ్యాయులకు తల్లిదండ్రులు, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## దళిత బాలికపై అత్యాచారం చేసిన నిందితులను శిక్షించాలి

**-జిల్లా డీవీఎంసీ సభ్యులు డిమాండ్**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** దళిత మైనర్ బాలికపై సామూహికంగా అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డీవీఎంసీ సభ్యులు డిమాండ్ చేశారు. గోరంట్లలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం డీవీఎంసీ సభ్యులు దేవరకొండ ఉమా శంకర్, పైపల్లి గంగాధర్, మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లాలో రామగిరి మండలం ఎడుగుర్రాలపల్లి గ్రామంలో దళిత మైనరు బాలికపై 14మంది సామూహిక అత్యాచారం చేసిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ సంఘటనకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని డీవీఎంసీ సభ్యులు డిమాండ్ చేసారు. తండ్రి లేని దళిత మైనర్ బాలికపై అత్యాచారం చేస్తూ ఆ వీడియోలు వైరల్ చేస్తూ ఒకరి తర్వాత ఒకరు అత్యాచారం చేయడం చాలా సిగ్గుచేటు అయిన విషయం ఈ సంఘటనను సభ్య సమాజంలో ఈ సంఘటన సభ్య సమాజానికే తల దించుకొనేలా ఉందని అన్నారు. ఈ సంఘటనను ప్రతి ఒక్కరు అందరూ ఖండించాలని నిందితులు ఏ పార్టీకి చెందిన ఏ కులానికి చెందిన వారైనా శిక్షించాలని డీవీఎంసీ సభ్యులు తీవ్రంగా ఖండిచారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా దళిత గిరిజనులను కాపాడాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వానికి ఉందని ఈ సందర్భంగా నాయకులు వాపోయారు. దళిత బాలిక కుటుంబానికి రక్షణ కల్పిస్తూ ప్రభుత్వము అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని సభ్యులు కోరారు. నిందితులకు కఠిన శిక్ష వేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# తొలగించిన డ్రైనేజీ కాలువలకు మరమ్మతులు చేపట్టాల్సిందే!!

**-మున్సిపల్ అధికారులపై పరిటాల శ్రీరామ్ ఆదేశాలు**

**-మరమ్మతులకు కదిలిన యంత్రాంగం**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ఇటీవల పట్టణంలోని ప్రధాన వాణిజ్య సముదాయాల ప్రాంతాలలో డ్రైనేజీని జెసిబి లతో తొలగించి చిన్న విన్నం చేసి మరమ్మత్తులు అయ్యా వ్యాపారస్తులకు వదలివేయడం పట్ల పరిటాల శ్రీరామ్ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. దీంతో ఆదివారం మున్సిపాలిటీ యంత్రాంగం మరమ్మ తులకు సమాయత్తమైంది. పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు మరమ్మ త్తులు చేపడుతున్న ప్రాంతాన్ని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తో కలిసి టిడిపి నాయకులు పరిశీలించారు. మున్సిపల్ అధికారులైన డి.ఈ వీరేష్ గారిని, శ్యానిటరీ ఇన్స్పెక్టర్ శామ్సన్, కేశవులను వెంటబెట్టుకుని పట్టణంలో వ్యాపార సముదాయాల ముందు తొలగిం చిన శిబిరాలను దెబ్బతిన్న డ్రైన్సును పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యాపార సముదాయాల ముందు పెద్ద ఎత్తున నిల్వ ఉన్న చెత్తను మురికి కాలువలు బ్లాక్ అయిన వాటిని స్థానిక తెదేపా నాయకులు పట్టణాధ్యక్షులు పరిసె సుధాకర్, శ్రీశైలం పురుషోత్తం గౌడ్, రాళ్లపల్లి షరీఫ్ తదితరులు కమిషనర్ దృష్టికి దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే దెబ్బతిన్న మురికి కాలువలను నిర్మించడంతోపాటు శ్రీదేవి హాల్ వద్ద కల్వర్టును నిర్మించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని కమిషన్ దృష్టికి తెదేపా నాయకులు తీసుకువెళ్లారు. తక్షణమే అందుకు సంబంధించిన ఎస్టిమేషన్స్ సిద్ధం చేయాలని డి.ఈ వీరేష్ కి మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ ఆదేశించారు పట్టణంలో మూడు రోజుల్లో వ్యాపార సముదాయాల ముందు తొలగించిన చెత్తను తొలగిస్తామని మున్సిపల్ కమిషనర్ తెదేపా నాయకులకు హామీ ఇచ్చారు

## సాక్షి ఛానల్ తో పాటు
# ఆ జర్నలిస్టులపై చర్యలు తీసుకోండి

**-పోలీసులకు ఫిర్యాదు చేసిన రాప్తాడు తెలుగు మహిళలు**

**-మహిళల్ని అవమానించిన వారికి కచ్చితంగా బుద్ధి చెబుతామన్న మహిళలు**



**రాప్తాడు మేజర్ న్యూస్:** వైఎస్సార్సీపీ అధినేత జగన్ కు చెందిన సాక్షి ఛానల్ లో అమరావతి మహిళల్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని రాప్తాడు నియోజకవర్గ తెలుగు మహిళలు ఆదివారం రాప్తాడు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అమరావతి మహిళల్ని కించపరిచారంటూ తెలుగు మహిళలు పోలీస్ స్టేషన్ కు వెళ్లి సాక్షి జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు, విశ్లేషకుడు కృష్ణంరాజులు చేసిన అనుచిత వ్యాఖ్యల గురించి వివరించారు. అమరావతి వేశ్యల రాజధాని అంటూ సాక్షి ఛానల్ లో జర్నలిస్టుల ముసుగులో ఉన్న ఈ ఇద్దరు తీవ్ర వ్యాఖ్యలు చేశారన్నారు. ఇది కేవలం ఆ ప్రాంత మహిళలకే కాకుండా మొత్తం రాష్ట్రంలో ఉన్న మహిళల్ని కించపరిచేలా ఉందని వారన్నారు. కొమ్మినేనితోపాటు కృష్ణంరాజుల మీద కేసులు నమోదు చేయాలన్నారు. సాక్షి ఛానల్ నిర్వహిస్తున్న భారతి రెడ్డిపై కూడా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత శనివారం ఉదయం లైవ్ డిబేట్లో నోరుపారేసుకున్నారు. అమరావతిని ఏ విధంగా సెక్స్ వర్కర్లకు నిలయం వ్యాఖ్యానిస్తారని ప్రశ్నించారు. సాటి మహిళలను అగౌరవపరుస్తుంటే ఖండించకుండా ఉన్నందుకు భారతిరెడ్డి కూడా బాధ్యురాలేనని, ఆమె కూడా మహిళలకు క్షమాపణ చెప్పాలన్నారు. ఐదేళ్లు అమరావతి ఉద్యమం చేసి వైసీపీకి 11 సీట్లు మాత్రమే వచ్చేటట్టు చేసి సత్తా చాటామని, ఇప్పుడు సాక్షి చానల్ మూసే వరకు మరో ఉద్యమం చేపడతామని మహిళలు ప్రకటించారు. కొమ్మినేని, కృష్ణంరాజుతో పాటు భారతి రెడ్డిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ఆ ఛానల్ ప్రసారాలను పూర్తిగా నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా మహిళ నేతలు, సభ్యులు, మండల కన్వీనర్ పంపు కొండప్ప తదితరులు పాల్గొన్నారు .

## వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలం రాచేపల్లి, నాయనవారిపల్లి గ్రామాలలో కృషి విజ్ఞాన కేంద్రం రెడ్డిపల్లి ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించినట్లు ఏఓ అన్వేష్ కుమార్ తెలియజేశారు.వ్యవసాయ రంగంలో అధిక మోతాదులో ఉపయోగించే ఎరువులు, పురుగు మందులకు స్వస్థి చెప్పి, పంటల సాగులో రైతులు వైవిధ్యతను ప్రోత్సహించాలని రేకులకుంట శాస్త్రవేత్త డాక్టర్ నారాయణ స్వామి శింగనమల మండల రైతులకు వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యంనూతన పద్ధతులు, వంగడాల విషయాలు, డ్రోన్ స్ప్రేయింగ్ తదితర అంశాలను అవగాహన కల్పిస్తున్నట్లు డాక్టర్ నారాయణ స్వామి తెలిపారు. పంటల సాగులో అనువైన విత్తనాలు, రకాలు వాతావరణ పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సలహాలు సూచనలు పాటించడం తక్కువ మందుల పిచికారీ తదితర అంశాలు అధిక దిగుబడుల పై ఆధార పడి ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమాన్ని మే 29 నుంచి జూన్ 12 వరకు గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో ప్రతి రోజు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ నారాయణ స్వామి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయనవారిపల్లి పంచాయితీ సర్పంచ్ రంగస్వామి ,శాస్త్రవేత్తలు డాక్టర్ నారాయణ స్వామి, డాక్టర్ కిషోర్ రెడ్డి, ముత్యాల రావు, మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్, పశు వైద్య అధికారి డాక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారిణిలు అక్కమ్మ, విశ్వేశ్వరి, రైతు సేవ కేంద్రం అధికారులు, నాగ శేషు, రాజేశ్వరి పవన్ కుమార్,విజయ్, ఫయాజ్, ఉమాదేవి, సంధ్య రాణి,పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా
# దినోత్సవానికి భారీ స్పందన

**కార్యక్రమానికి గైర్హాజరైన పశు వైద్య ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు**



**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని హేమావతి గ్రామ శ్రీ హేంజేరు సిద్దేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో తాసిల్దార్ లక్ష్మీనరసింహం, ఎంపీడీవో రామారావు ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగేంద్ర 2025 దినోత్సవం కార్యక్రమానికి భారీ ఎత్తున మండలంలోని అన్ని శాఖల అధికారులు మరియు కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దాదాపు 300 మంది దాకా హాజరు కావడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసి పోయింది. తాసిల్దార్ లక్ష్మీనరసింహం మాట్లాడుతూ యోగంనిత్యం చేస్తుంటే ఆనందం నీ వెంటే ఉంటుందని, 9 రకాల రోగం భోగం వద్దు యోగమే ముద్దు అంటూ స్లొగన్స్ తో పిలుపునిచ్చారు. ఎంపీడీవో రామారావు మాట్లాడుతూ ప్రజలు యోగాసనాలు నిత్యం చేస్తూ రోగం రొచ్చు ఎందుకురా యోగా చేయగా ముందుకు రా అంటూ శ్లోగన్స్ వినిపించారు. మండలంలోని పశువైద్య అధికారులు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు గైర్ హాజరు కావడం గమనార్హం. కేవలం ఏఎన్ఎం ఆశా వర్కర్లతోనే అంతర్జాతీయ యోగా దినోత్సవం ముగించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి జిల్లా వెలుగు డిఆర్డిఏ పిడి నర్సయ్య, గ్రామపంచాయతీ సర్పంచ్ తిప్పేస్వామి, ఎంపీపీ ఈరన్న, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కరేగౌడ్, కూటమి నాయకులు నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షుడు జయకుమార్, రామచంద్ర, శ్రీరాములు, మాజీ సర్పంచ్ కుమారస్వామి, ఏపీఎం ముత్యాలప్ప, ఐసిడిఎస్ సిడిపిఓ గంగరత్న, పోలీసు సిబ్బంది ఎస్ఐ ఇషాక్ బాషా, ఏఎస్ఐ రామాంజనేయులు, డీలర్ జయరాం, ప్రభాకర్, నారాయణప్ప, జనసేన నాయకులు శివరం శివ కుమార్ యాదవ్, వెలుగు సిబ్బంది, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, మండల గ్రామస్థాయి అధికారులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, యానిమేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో సంచార పశు వైద్యం..



మడకశిర మేజర్ న్యూస్: మూగజీవాలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం సంచార పశు వైద్య వాహనాలను అందుబాటు లోకి తెచ్చింది. ఈ సేవల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో రోగాల బారిన పడిన పశు వులకు సకాలంలో పశు వైద్య సిబ్బంది చికిత్స అందిస్తున్నారు.ఇందులో భాగం గా ఆదివారం రోజు మడకశిర పట్టణ పరిధిలో గల చీపులేటి గ్రామంలో రైతు రామ కృష్ణారెడ్డికి చెందిన పశువులు వ్యాధి తో బాధపడుతున్న వాటికి మడకశిర సంచార పశు వైద్య వాహనం మరియు సిబ్బంది విచ్చేసి రైతు ద్వారా వివరాలను తెలుసుకొని అనంతరం వ్యాధి లక్షణాలను బట్టి చికిత్స అందించారు.తదనంతరం గ్రామంలో పలుచోట్ల పశువులకు చికిత్సను అందించారు ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి వెటర్నరీ డిప్లొమ, సహాయకులు,సంచార వాహన డ్రైవర్ అటెండర్, పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో యోగాంధ్ర ర్యాలీ

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పట్టణంలో యోగాంధ్ర ర్యాలీ సోమవారం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ క్రాంతి కుమార్ తెలిపారు. ఆదివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ పట్టణంలోని హనుమాన్ సర్కిల్ నుంచి ఉదయం 8 గంటలకు ఈ ర్యాలీ ఆర్టీసీ బస్టాండ్ వరకు జరుగుతుందన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం లో భాగంగా నిర్వహించే ఈ ర్యాలీలో ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఘనంగా శ్రీ క్షేత్ర సిద్దరబెట్ట శ్రీ బాలేహున్నూరు శాఖ మఠ 19వ వార్షికోత్సవ వేడుకలు





మడకశిర మేజర్ న్యూస్: కర్ణాటక రాష్ట్రం కొరటగేర తాలూకా పరిధిలోని ప్రసిద్ధి చెందిన శ్రీ క్షేత్ర సిద్ధర బెట్టలో ఆదివారం శ్రీ బాలే హున్నూరు శాఖ మఠ 19వ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర రైల్వే సహాయ మంత్రి సోమన్న, కర్ణాటక హోమ్ మినిస్టర్ డా. పరమేశ్వరప్ప, తుమకూరు ఎమ్మెల్యే జ్యోతి గణేష్ తో పాటు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుతగా నాయకులను మఠాధిపతులు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం వేడుకలలో భాగంగా నిర్వహించిన పలు శుభ కార్యక్రమాలలో గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, తెదేపా నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ దాసిరెడ్డి, మీడియా కో ఆర్డినేటర్ రవికుమార్,తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలతో మండల కన్వీనర్ అభిలాష్ సమావేశం సమావేశం



లేపాక్షి, మేజర్ న్యూస్:లేపాక్షి మండలంలోని మైదుగోళం పంచాయతీ లో స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,అనుబంధ సంఘాల నాయకులతో మండల కన్వీనర్ అభిలాష్ ఆదివారం సమావేశం ఏర్పాటు చేశారు. మైదుగోళం టిడిపి నాయకులు నూతనంగా ఎన్నికైన మండల కన్వీనర్ అభిలాష్ కు సన్మానం చేసి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అభిలాష్ మాట్లాడుతూ అధ్యక్షునిగా నన్ను ఎన్నుకున్నందుకు, సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అన్నారు. కార్యకర్తే కన్వీనర్ అని, పార్టీ లో కష్టపడే ప్రతీ కార్యకర్తలకు పార్టీ న్యాయం చేస్తుందన్నారు. అందరూ నాతో సహకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మైదుగోళం గ్రామ సర్పంచ్ రామచంద్ర రెడ్డి, ఖలీల్, మూర్తి, నాగరాజు, వసీమ్, ముబారక్, కెఎన్ పూర్తి, షాజహాన్, బాబు, ఆంజనేయులు, కొండప్పయ్య పాల్గొన్నారు.

## శ్రీ దుర్గాదేవి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి విరాళం

లేపాక్షి , మేజర్ న్యూస్:లేపాక్షి పంచాయతీ కార్యాలయం ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ దుర్గాదేవి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి లేపాక్షి కి చెందిన ఈడిగ అంజనప్ప కుమారుడు లేపాక్షి తెలుగుదేశం పార్టీ నాయకుడు ఈడిగ రమేష్ రూ.50 వేల రూపాయలు ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులకు విరాళంగా అందజేశారు. నిర్మాణం పూర్తయిన దశలో సహాయ సహకారాలతో పాటు మరింత వస్తువు రూపంలో కూడా సహకారం అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం ఆయనకు కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.



# ‘సూర్య’ కథనానికి కదిలిన పోలీస్ అధికారులు

### – ఇంటికి వేసిన తాళాలు తొలగింపు – బాధితులు ఇంటిలోకి చేరిక

హిందూపురం మేజర్ న్యూస్:– రూరల్ మండల పరిధిలోని గోళాపురం గ్రామంలో ఓ వ్యక్తి మరణించి దాదాపు 5 సంవత్సరాలు అయింది అయితే మరణించిన వ్యక్తి తనకు 50 వేల రూపాయలు ఇవ్వాలని ఇటీవల ఓ మహిళా మృతి చెందిన కుటుంబ సభ్యులను డిమాండ్ చేస్తూ ఆఖరికి ఇంటి వారిని బయటికి గెంటేసి తలుపులకు తాళాలు వేసిన ఘటన గోళాపురం గ్రామంలో వెలుగు చూసిన ఘటనపై నేటి దినపత్రిక సూర్య దినపత్రికలో వెలువడిన కథనానికి పోలీసులు స్పందించారు. మృతి చెందిన తన భర్త హనుమప్ప అప్పు తీసుకున్నట్లు ఎలాంటి ఆధారం లేకపోయినా అప్పు చెల్లించాలని ఇబ్బందులు పెడుతూ ఆఖరికి తన ఇంటికి తాళాలు వేసి తన కుటుంబ సభ్యులను బయటకు గెంటేసి ఇబ్బందులు పెడుతున్నారని గంగమ్మ అనే బాధితురాలు హిందూపురం రూరల్ అప్గ్రేడ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది,బాధితురాలు ఫిర్యాదు మేరకు వివిధ దిన పత్రికలలో కథనాలు వెలువడ్డాయి. ఇందుకు స్పందించిన రూరల్ అప్గ్రేడ్ సిఐ ఆంజనేయులు ప్రత్యేక చొరవ చూపి సమస్యకు పరిష్కార మార్గం చూపాలని పోలీసులకు ఆదేశించారు. వెంటనే పోలీసులు అప్పుల కుంట,గొల్ల పురం గ్రామాలను సందర్శించి ఇరు వర్గాల వారినివి చారణ చేపట్టి సమస్యను తెలుసుకున్నారు. గోళాపురం గ్రామం ఎస్సీ కాలనీలో గ్రామస్తుల సమక్షం లో గంగమ్మ అనే మహిళ



ఇంటికి వేసిన తాళాలు తొలగించి ఆమె కుటుంబ సభ్యులను ఇంటిలోకి చేర్చారు. అప్పల కుంట చెందిన అంజక్క ఆమె కుమారుడు సుధాకర్ ఎప్పుడు పడితే అప్పుడు తమ ఇంటి వద్దకు వచ్చి చనిపోయిన తన భర్త 50 వేల రూపాయలు ఇవ్వాలని గొడవలు చేస్తుంటారని బాధితురాలు పోలీసులతో వాపోయారు. ఎలాంటి ఆధారం లేకున్నా 50 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆఖరికి తన ఇంటికి తాళాలు వేసి ఆర బయటకు గెంటి వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వారు ఎప్పుడైనా గొడవకు వస్తే తమ దృష్టికి తీసుకురావాలని పోలీసులు బాధితురాలకు సూచించారు.

## బిజెపి ఎమ్మెల్సీ సోము వీర్రాజును మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులు బళ్ళారి అనిల్ కుమార్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ తరపున ఎమ్మెల్సీగా ఎన్నికైన సందర్భంగా బలిజ సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక రాంనగర్ ఎస్సార్ గ్రాండ్ హోటల్లో ఎమ్మెల్సీ సోము వీర్రాజును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జనసేన సీనియర్ నాయకులు బళ్ళారి అనిల్ కుమార్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. బలిజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు క్రియాశీలక పాత్ర పోషిస్తారని అనిల్ కుమార్ అభిప్రాయపడ్డారు.

## గుర్తు తెలియని మహిళ శవం అనంతపురం టీవీ టవర్‌కు చెందిన ఎరుకల తన్మయిగా గుర్తింపు

### – కూడేరు సిఐ రాజు



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండల పరిధిలోని ఎన్.సి.సి నగర్ సమీపంలోని శనివారం గుర్తుతెలియని మహిళ శవం కనుగొన్న విషయం తెలిసినది, ఆదివారం కూడేరు సిఐ రాజు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసుకుని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి యందు పోస్టుమార్టం చేయించి అమ్మాయి వివరాలు సిఐ రాజు విలేకరులకు తెలియజేశారు, నిన్నటి దినం అనగా శనివారం గుర్తుతెలియని అమ్మాయి శవం వివరాలు తెలియజేశారు, అమ్మాయి జూన్ 4వ తేదీ మిస్సింగ్ కేస్ అనంతపురం పట్టణమునందు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు అమ్మాయి తల్లిదండ్రులు మిస్సింగ్ అయినట్లు అమ్మాయి కనబడట్లేదని తల్లిదండ్రులు కంప్లైంట్ చేయడం జరిగిందని, అమ్మాయి అనంతపురం టీవీ నగర్ కాలనీకి సంబంధించిన అమ్మాయిని మృతి చెందిన అమ్మాయి పేరు ఏరికిల తన్మియ అమ్మాయి ఇంటర్,సెకండియర్ చదువుతున్నట్లు వయసు 20 సంవత్సరాలు అమ్మాయి చేతికి బ్రాస్ లైట్, కాలుకు నల్లపూసలగుర్తించి మృతి చెందిన తన్మయి తల్లిదండ్రులు ఆవేదన చెందారు, అమ్మాయి తల్లిదండ్రులు తెలిపిన కంప్లైంట్ ద్వారా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సిఐ రాజు విలేకరులకు తెలియజేశారు.

## మహిళలను కించపరిచిన వారిపై పోలీసులకు ఫిర్యాదు



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: మహిళలను కించపరిచి మాట్లాడిన సాక్షి ప్రతినిధి కొమ్మినేని శ్రీనివాసులు, కృష్ణంరాజు పై చర్యలు తీసుకోవాలని టిడిపి నాయకులు మహిళా సంఘాల ప్రతినిధులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఆదివారం పట్టణ పోలీస్ స్టేషన్ ముందు నిరసన తెలిపి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని నినాదాలు ఇచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అమరావతి రాజధాని వేశ్యల రాజధాని అంటూ మహిళలను కించపరిచే విధంగా ఛానల్ లో మాట్లాడడం వారి దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ లో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ అధ్యక్షురాలు పద్మావతి, కార్యదర్శి రామ తులసమ్మ, ఆర్ పి యు నాయకులు గంగమ్మ, లక్ష్మీ కుమారి, పుష్ప, ధరణి, గాయత్రి, శోభారాణి, భవాని, మాజీ జెడ్పిటిసి చెన్నకేశవులు, టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, నాయకులు దయ్యాల ఉమాపతి, గంగాధర్ నాయుడు, అమ్మినేని కేశవ నాయుడు, కోనంకి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్ర ర్యాలీని విజయవంతం చేయండి

నల్లచెరువు, మేజర్ న్యూస్ :అంతర్జాతీయ యోగా ఉత్సవాలు భాగంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నేడు ఉదయం 9:30 లకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ప్రారంభమయ్యే యోగా ర్యాలీ లో ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని ఎంపీడీవో రఘునాథ్ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు.

## మోడల్ స్కూల్లో 24న ప్రవేశ పరీక్ష




అగళి మేజర్ న్యూస్: స్థానిక మోడల్ స్కూల్లో ఆరవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు మిగిలి ఉన్న సీట్లు భర్తీ చేయుటకు నోటిఫికేషన్ జారీ చేసినట్లు ప్రిన్సిపాల్ మహమ్మద్ జాఫర్ తెలిపారు.మోడల్ స్కూల్లో విద్యార్థులు ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకొనుటకు ఈనెల 20వ తేదీ ఆఖరు తేది అని దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు 24వ తేదీ ప్రవేశ పరీక్ష నిర్వహించబడును అని తెలిపారు.అదే విధంగా ఇంటర్మీడియట్లో ప్రవేశం కొరకు పదవ తరగతిలో వచ్చిన మార్కుల ఆధారంగా ఎంపిక చేయబడునని ఆయన తెలిపారు.కావున ఆసక్తి ఉన్న విద్యార్థులు తల్లిదండ్రులు దరఖాస్తు చేసుకోగలరని ప్రిన్సిపల్ మహమ్మద్ జాఫర్ తెలిపారు.

# నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలన్నదే నా సంకల్పం

- కార్యకర్తలు, నాయకులకు అందుబాటులో ఉంటాను వారికి సమస్యలు తీరుస్తా
- ఈ నెల 12న తల్లికి వందనం పథకం అమలు - సంవత్సర పాలన పూర్తిపై ధన్యవాదాలు
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



**కదిరి, మేజర్ న్యూస్ :** కదిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని, ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలన్నదే తన సంకల్పం అని, అందుకు అనుగుణంగానే పనిచేస్తున్నామని ఎమ్మెల్యే కందికుం ట వెంకట ప్రసాద్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కంది కుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలకు మంచి చేశామని, కొందరి మాత్రం ఇబ్బందులు ఉంటుందని ఎవరైతే భూ కబ్జాలకు పాల్పడిన వారు, రియల్ ఎస్టేట్ పేరుతో ప్రజలను మోసం చేసిన వారు, కార్యాల యాల్లో దళారులు, అసాంఘిక శక్తులను పాల్పడే వారికి ఇబ్బందులు ఉంటాయని, సామాన్య ప్రజలకు మంచి చేశామన్నారు. ముఖ్యమంత్రి నుంచి తన వరకు ఈ ఏడాది కాలంలో పేద ప్రజల అభివృద్ధికి, సంక్షేమానికి కృషి చేయడం జరిగిందన్నారు. ప్రజా పాలనపై ఎప్పటికప్పుడు ప్రజలకు మీడియా, సోషల్ మీడియా ద్వారా సమాచారం చేరవేస్తున్నామన్నారు. జగన్‌రెడ్డి బటన్ నొక్కుడు మాదిరిగా కాకుండా ప్రజలు విస్మరిస్తే జగన్‌రెడ్డిని లెవన్‌రెడ్డిని చేశార న్నారు. కరోనా వ్యాపిస్తోందని మహానాడుకు అనుమతులు ఇవ్వవద్దని కడప జిల్లా ఎస్పీ, కలెక్టర్ లకు వైసీపీ వారు ఫిర్యాదులు చేశారన్నారు. గత ప్రభుత్వ హయాంలో తమకు అనుమతులు ఇవ్వకుం టే తాము రోడ్డుపైకి వచ్చి ప్రజా సమస్యలపై పోరాటా లు చేశామ న్నారు. కానీ మా ప్రభుత్వంలో వెన్ను పోటు అంటూ వారు ధర్నాకు పిలుపునిస్తే తామే పోలీసుల ను సెక్యూరిటీగా ఇచ్చామని, వారు చెప్పిన అబద్దాలు, మోసాలు ప్రజలు నమ్మలేదని, కానీ అబద్దాలు చెబుతుంటే రాజకీయ పార్టీగా తిప్పి కొట్టామని తెలిపారు. గత ఎన్నికల సమయంలో ప్రజలకు తాను ఎలాంటి హామీలు ఇవ్వలేదని, ప్రజలు తనపై నమ్మ కం, విశ్వాసంతో గెలిపించారని, వారి ఆదరణకు అనుగుణంగానే మంచి పాలనతో పాటు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. కదిరి పట్టణంలో వినాయక చవితి పండుత సందర్భంగా పవర్ కట్ లేకుండా చర్యలు చేపడుతున్నామని, ఈ విషయం ఇప్పటికే ఎస్ఈతో కూడా చర్చించినట్లు తెలిపారు. కార్యకర్తలు, నాయకులకు సంతృప్తి పరిచేలా చర్యలు తీసుకొంటానని, తాను ఎమ్మెల్యే అయినా కూడా తాను కూడా మీలాంటి మనిషినేని, తనపై ఒత్తిడి పెంచవద్దని సూచించారు. గురు, శుక్ర, శనివారాల్లో మన ఇంటికి మన ఎమ్మెల్యే కార్యక్రమం నియోజకవర్గంలో చేపడుతున్నామని, ఉదయం 8.30 నుంచి 11.30 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 3. గంటల నుండి సాయంత్రం వరకు కొనసాగిస్తామన్నారు. అలాగే మిలిగిన మూడు రోజులు 10.30 నుంచి 12.30 వరకు, సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటలకువరకు పట్టణంలోని ఆర్అండ్‌బీ నందు ప్రజలకు, కార్యకర్తలు, నాయకులకు అందుబాటులో ఉంటానని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు సమయ పాలన పాటించాలని, ఏదైన ప్రభుత్వ కార్యక్రమాలు ఉంటే వెళ్తామని, ఆపై ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఆదివారం మీలాగే తనకు సెలవు కావాలని, నాయకులు, కార్యకర్తలు సహృదయంతో చెబుతున్నా అర్థం చేసుకోవాలని సూచించారు. తనకు ఆస్తులపై మమకారం లేదని, భవిష్యత్తులో తాను ఇల్లు కట్టుకొన్నా కూడా తాను,తన సతీమణి అనంతరం ఆస్తిని కదిరి లక్ష్మినరసింహస్వామి ఆలయానికి చెందేలా వీలునామా రాస్తామన్నారు. కొందరు వక్రీకరణ చేస్తున్న వారికి సూటిగా చెబుతున్నామన్నారు. అధికారంలో ఉన్నాం, బెదరకొట్టే ప్రయత్నం చేస్తున్నారని, ఈ బెదరడాలు ఉండవని, ప్రజలకు మంచి చేయడంతో పాటు వారికి ఆదర్శంగా నిలుస్తామని తెలిపారు. ప్రజలకు తమపై పెట్టుకొన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే కందికుంట తెలిపారు. ఈ నెల 12న అమ్మకు వందనం పథకం అమలు చేయడం జరుగుతుందని, అలాగే ఈ నెలలోనే అన్నదాత రైతు సుఖీభవ పథకాన్ని కూడా అమలు చేయడం జరుగుతుందన్నారు. ఆగస్టు నెలలో ఉచిత బస్సు పథకాన్ని సైతం అమలు చేయడం జరుగుతుందన్నారు. మరోసారి ఏడాది పాలన పూర్తి అయిన సందర్భంగా ప్రజలకు ధన్యవాదాలను తెలియజేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి,
కంబదూరు

# ఉగ్రవాదం అంతం బీజేపీ పంతం

## - ఎమ్మెల్సీ సోము వీర్రాజు

**పామిడి, మేజర్ న్యూస్:** దేశంలో ఉగ్రవాదం అంతం చేయడమే బీజేపీ పంతమని ఎమ్మెల్సీ సోము వీర్రాజు పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఆదివారం ఆపరేషన్ సింధూర్ పై చాయ్ పే చర్చ కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ... పహల్గాం పాశవిక ఉగ్రవాద దాడికి ప్రతి ఘటనగా భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలో జరిగిన ఆపరేషన్ సింధూర్ ద్వారా భారత్ సత్తా ఏంటో చూపిందన్నారు. భారత సమగ్రతను శాంతి భద్రతలను దెబ్బతీస్తే ఉపేక్షించేదిలేదని ప్రపంచానికి తెలిసేలా సందేశాన్ని ఇచ్చిందన్నారు. ఉగ్రవాదంని అంతం చేయడం పట్ల కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధిని ఈ ఆపరేషన్ సింధూర్ తెలియజేస్తుందన్నారు. ఈ ప్రతిదాడి భారత స్వాభిమానంకి సంకేతమన్నారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మె ఎక్కను నాటారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు రాజేష్, యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు మిట్టా వంశీకృష్ణ, యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్, బీజేపీ మండల అధ్యక్షుడు అంజినాయక్, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ప్రభాకర్ చౌదరి, మున్సిపల్ మాజీ చైర్మన్ గౌస్పీరా, ఎంపీటీసీ మాజీ సభ్యులు జింకల సంజీవకుమార్ తదిత రులు పాల్గొన్నారు.




# కాంస్య పతకం సాధించిన జిల్లా మహిళల హాకీ జట్టు



ధర్మవరం మేజర్ న్యూస్: హాకీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యం లో భీమవరం లో గత మూడు రోజులుగా జరుగుతున్న 15వ రాష్ట్రస్థాయి జూనియర్ మహిళల హాకీ పోటీలలో సత్యసాయి జిల్లా జట్టు కాంస్య సాధిం చింది. శుక్రవారం జరిగిన మొదటి లీగ్ మ్యాచ్ లో నంద్యాల జిల్లా జట్టుపై 16-0, రెండవరోజు నెల్లూరు జిల్లా జట్టుపై 11-0తిరుపతి జిల్లా జట్టుపై 3-1స్కోరుతో విజయం సాధించి సెమీఫైనల్ చేరుకుంది సెమీ ఫైనల్ మ్యాచ్ అనంతపురం జిల్లా జట్టుతో తలపడి నిర్ణీత సమయానికి ఇరుజట్లు 1-1 గోల్స్ తో డ్రాగా ముగిసింది అనంతరం పెనాల్టీ షూట్ అవుట్ లో 3-2 గోల్స్ తేడాతో ఓటమి చెందింది. మూడవ స్థానం కోసం ప్రకాశంజిల్లా సత్యసాయి జిల్లా జట్ల మధ్య జరిగిన మ్యాచులో 2-0 గోల్స్ తేడాతో గెలుపొంది తృతీయ స్థానం దక్కించుకుంది, తృతీయ స్థానం సాధించిన సత్యసాయి జిల్లా జట్టుకు ఎమ్మెల్సీ మోషేను రాజు ,హాకీ ఆంధ్రప్రదేశ్ జనరల్ సెక్రటరీ హర్షవర్ధన్ తదితరులు బహుమతులను అంద చేసారు. సత్యసాయి జిల్లాకు చెందిన హేమ బెస్ట్ డిఫెండర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డు దక్కించుకుంది. విజయం సాధించిన జట్టు సభ్యులను, హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ బి.సూర్యప్రకాష్ బీ.వీ. శ్రీనివాసులు, బండి వేణుగోపాల్,పళ్లెం వేణుగోపాల్, మేనేజర్ అరవింద్ గౌడ్, కోచ్ మారుతి ప్రసాద్, అంజన్న, గౌరిప్రసాద్, సత్య సాయి జిల్లా స్పోర్ట్స్ అథారిటీ హాకీ కోచ్ హుస్సేన్ సీనియర్ క్రీడాకారులు అభినందనలు తెలియ జేశారు.




# విద్యుత్ శాఖ పరపతి సంఘం కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి ఫోటో అదృశ్యం

అనంతపురం టౌన్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున రాష్ట్ర ముఖ్యమంత్రి ఫోటోతో పాటుగా ఉపముఖ్యమంత్రి ఫోటోను ఉంచాలని ప్రత్యేకమైన ఉత్తర్వులను అందించి వాటికి సంబంధించి నివేదికలను కూడా ఆయా కార్యాలయాలకు పంపింది. కానీ నగరంలోని విద్యుత్ శాఖ ఉద్యోగుల పరపతి కార్యాలయంలో కేవలం ముఖ్యమంత్రి చిత్రపటాన్ని ఉంచి ఉపముఖ్యమంత్రి చిత్రపటాన్ని పెట్టకుండా ఆయనకు అవమానం చేశారు. దీంతో ఉద్యోగులలోని ఆయన అభిమానులు అక్కడి ఉద్యోగుల తీరుపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. అటు ఉద్యోగులు ఇటు జనసేన పార్టీ నేతలు కూడా దీనిపై సీరియస్ గా వ్యవహరిస్తున్నారు. ముఖ్యమంత్రి ఫోటోతోపాటుగా ఉపముఖ్యమంత్రి ఫోటోను ఉంచాలని ఉత్తర్వులు ఉన్న వాటిని అధికారులు బేఖాతరు చేయడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



## సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో గోమాతకు అంతిమ సంస్కారాలు

అనంతపురం, మేజర్ న్యూస్ : ప్రస్తుత పరిస్థితుల్లో మనుషులే కాదు నోరులేని జీవాలు కూడా ఆహారం లేకుండా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. బాబా అనుగ్రహంతో వివిధ ప్రాంతాల్లో మనుషులకు ప్రతినిత్యం దాదాపు 18 సంవత్సరాలుగా మూడు పూటలా ఆహారనందిస్తున్నాను కానీ గో వులు ఎన్నో చోట్ల రోడ్లమీద సంచరిస్తున్నాయి. వాటి యజమానులు అవి పాలు ఇచ్చినంత వరకు జాగ్రత్తగా కాపాడుకొని ఆ తర్వాత వదిలేస్తున్నారు. ఇటువంటి గోవులు కొన్ని వందల సంఖ్యలో ప్రతిరోజు మనకు వివిధ ప్రాంతాల్లో దర్శనమిస్తున్నాయి. వీటి సంరక్షణ కొన్ని గో శాలను చేస్తున్నప్పటికీ ఇంకా చేయాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా యజమానులు వాటిని సంరక్షించి బాధ్యత తీసుకోవాలనిలేని ఎడల మున్సిపాలిటీ వారు వారి మీద చర్యలు తీసుకోవాలని రోడ్లమీద సంచరించకుండా చూడాలని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ కోరారు. ఈ దినం లక్ష్మీ నగర్ బైపాస్ సమీపంలో ఒక గోవు కొన్ని గాయాలతో బాధపడుతూ మృతి చెందగా స్థానిక సమాచారం మేరకు అక్కడికి చేరుకుని ఆ గోమాతకు పూజలు నిర్వహించి వడి బియ్యం పెట్టి ప్రత్యేకంగా ఒక వాహనాన్ని ఏర్పాటు చేసి అంతిమ సంస్కారాలు పూర్తి చేశామని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ విజయ సాయికుమార్ తెలిపారు. ద్వాదశి ఘడియలు ఉండటంతో భగవంతుడు గోవుకు ఈ విధంగా సేవ చేసే అవకాశం ఇచ్చారని ఈ యొక్క అంతిమ సంస్కారాలు నిర్వహించుటకు మాతృమూర్తి రుక్మని ఆర్థిక సాయం అందించారని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ తెలిపారు. ఇప్పటివరకు సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో 1679 మంది ఆత్మ బంధువులకు 10 గోవులకు 16 వానరాలకు అంతిమ సంస్కారాలు నిర్వహించామని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ తెలిపారు.

## వివాహ కార్యక్రమానికి హాజరైన వైఎస్ఆర్సిపి నాయకులు



మడకశిర మేజర్ న్యూస్ : మండల పరిధిలోని చందకచర్ల గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న ఎగువ అచ్చంపల్లి తాండాకు చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు చంద్ర నాయక్ కూతురు క్షేత్రబాయి వివాహ వేడుకలు ఆదివారం తమ స్వగ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ శుభ కార్యక్రమానికి స్థానిక వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి తో పాటు స్థానిక నాయకులు హాజరయ్యారు.. అనంతరం నాయకులు వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామిరెడ్డి,ఎంపీపీ కవితా సత్యనారాయణ, మడకశిర నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు శేషాద్రి, ఎంపీటీసీ గోపాల్ నాయక్, నాయకులు పంచాయతీ అధ్యక్షులు నారాయణస్వామి, రుద్రప్ప, మల్లేశప్ప, వైయస్సార్సీపి యువ నాయకులు కే పి దివాకర్ , తిమ్మారెడ్డి, టీడీపల్లి రంగనాథ్,విజయ్ కుమార్, చిరంజీవి ధనంజయ, శశిధర్, కాలే నాయక్, మంజు, దాసన్న, గిరిధర్, తిప్పన్న, మంజునాథ్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి




అనంతపురం, మేజర్ న్యూస్ : రోడ్డు ప్రమాద క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఆదేశించారు. ఆదివారం రాత్రి అనంతపురం ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని ఆర్థో వార్డు, సర్జరీ వార్డులో గార్లదిన్నె మండలం తిమ్మంపేట గ్రామం సమీపంలో శనివారం రాత్రి లారీ, బొలెరో వాహనం ఢీకొని గాయపడి చికిత్స పొందుతున్న క్షతగాత్రులు, వారి కుటుంబ సభ్యులను జిల్లా కలెక్టర్ పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాద క్షతగాత్రులకు అండగా ఉంటామని, వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, ఆర్థో హెచ్.ఓ.డి డా.ఆత్మరాం, తదితరులు పాల్గొన్నారు.

# మెదడులో కణితుల కల్లోలం

### - అంతర్జాతీయ బ్రెయిన్ ట్యూమర్ డే - బ్రెయిన్ ట్యూమర్లపై అవగాహన పెంచుకుందాం

### డా. సి. అనిల్, కన్సల్టెంట్ న్యూరోసర్జన్, కిమ్స్ సవీరా, అనంతపురం



**అనంతపురం, మేజర్ న్యూస్ :** ప్రతి సంవత్సరం జూన్ 8న అంతర్జాతీయ మెదడు కణితుల (బ్రెయిన్ ట్యూమర్) దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ దినోత్సవం లక్ష్యం మెదడులోని కణితులపై అవగాహన కల్పించడం, తొందరగా గుర్తించడాన్ని ప్రోత్సహించడం, మరియు బాధితులకు మద్దతుగా నిలవడం. బ్రెయిన్ ట్యూమర్ బాధితులు మరియు వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న సవాళ్లను గుర్తు చేస్తూ, మెరుగైన ఫలితాల కోసం సమిష్టిగా చైతన్యం కలిగించాల్సిన అవసరం ఉంది.

**బ్రెయిన్ ట్యూమర్ అంటే ఏమిటి?**

బ్రెయిన్ ట్యూమర్లు అంటే మెదడులో ఏర్పడే అసాధారణ సెల్ పెరుగుదల. ఇవి మాలిగ్నెంట్ (క్యాన్సర్) లేదా బెనైన్ (క్యాన్సర్ కానివి) కావచ్చు. కానీ బెనైన్ ట్యూమర్లు కూడా మెదడులోని సున్నితమైన భాగాలపై ఒత్తిడి తేవడంతో ప్రాణాలకు ముప్పుగా మారవచ్చు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏడాది దాదాపు 3 లక్షల మందిలో కొత్త బ్రెయిన్ మరియు సెంట్రల్ నర్వస్ సిస్టమ్ ట్యూమర్లు గుర్తించబడుతున్నాయి. ఇవి అన్ని వయసులవారిలో, ముఖ్యంగా పిల్లలలో కూడా కనిపించవచ్చు. ముందస్తు గుర్తింపు ఎంతో కీలకం, బ్రెయిన్ ట్యూమర్ లక్షణాలను తొందరగా గుర్తించడం ద్వారా చికిత్స విజయవంతంగా ఉండే అవకాశాలు పెరుగుతాయి.

**కొన్ని సాధారణ లక్షణాలు ఇవే:**

తీవ్రమైన తలనొప్పులు, ముఖ్యంగా ఉదయం తీవ్రంగా ఉండటం అసాధారణంగా వాంతులు రావడం, చూపులో సమస్యలు (బ్లర్, డబుల్, లేదా పక్కదిశ చూపు కోల్పోవడం), ఫిట్స్ రావడం, చెయ్యి లేదా కాళ్లలో చలనం కోల్పోవడం, సమతుల్యత లోపించటం, మాటలలో తడబాటు, ప్రవర్తనలో మార్పులు, వినికిలో సమస్యలు, జ్ఞాపకశక్తి లేదా ఆలోచనా సామర్థ్యంలో మార్పులు, ఈ లక్షణాలు కనిపించినప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించడం ద్వారా ముందస్తుగా నిర్ధారణ జరగుతుంది. దీని ద్వారా మనం చికిత్స చేయించుకోవడానికి అవకాశం ఉంటుంది.

**ప్రత్యేక చర్యల పిలుపు**

ప్రపంచ బ్రెయిన్ ట్యూమర్ దినోత్సవం సందర్భంగా, మనందరం ఈ క్రింది చర్యల పట్ల చురుగ్గా వ్యవహిద్దాం

**అవగాహన పెంచడం:** బ్రెయిన్ ట్యూమర్లపై మనం ఇతరులకు సమాచారం అందించడం, బాధితులకు మద్దతు: వారిని అర్థం చేసుకొని మానసికంగా, శారీరకంగా ఆదుకోవడం

**పరిశోధనలకు మద్దతు:** కొత్త చికిత్సలు అభివృద్ధి చెందేలా పరిశోధనలకు మద్దతు ఇవ్వడం ఆరోగ్యవంతమైన జీవనశైలి: అన్ని సందర్భాలలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎంతో అవసరం కిమ్స్ సవీరలో న్యూరోసర్జరీ విభాగం కిమ్స్ సవీర హాస్పిటల్‌లో న్యూరోసర్జరీ విభాగం ఆధునిక పరికరాలతో సమీకృతంగా పనిచేస్తోంది. బ్రెయిన్ ట్యూమర్లను గుర్తించేందుకు, అత్యుత్తమ చికిత్స అందించేందుకు న్యూరోసర్జన్, ఆంకాలజిస్టు, న్యూరోరేడియాలజిస్టు కలిసిన మల్టీ-డిసిప్లినరీ టీమ్ ద్వారా సమగ్ర వైద్యం అందిస్తున్నారు.

## దళిత బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలి

### - అంబేద్కర్ విగ్రహం వద్ద జిల్లా దళిత, గిరిజన సంఘాల నిరసన

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** సత్య సాయి జిల్లా రామగిరి మండలం ఓ గ్రామానికి చెందిన దళిత బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఆదివారం స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద అనంతపురం దళిత, గిరిజన సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ తండ్రి లేని అమాయక దళిత మైనర్ బాలికపై కొందరి యువకులు అత్యాచారం చేస్తూ ఆ వీడియోలు వైరల్ చేస్తూ ఒకరి తర్వాత ఒకరు అత్యాచారం చేయడం సిగ్గుచేటన్నారు. ఈ సంఘటనను సభ్య సమాజం అందరూ ఖండించాలని, నిందితులు ఏ పార్టీకి చెందిన ఏ కులానికి చెందిన వారైనా శిక్షించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా దళిత ,గిరిజనులను కాపాడాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వానికి ఉందన్నారు. దళిత బాలిక కుటుంబానికి రక్షణ కల్పించి అన్ని విధాలా అండగా నిలవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాన్ని త్వరలోనే పరామర్శించి జిల్లా కలెక్టర్ వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు నారాయణస్వామి,ఎస్సీ ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నేరమెట్ల ఎల్లన్న, డివిజనల్ సభ్యులు బండారు కుల్లాయప్ప, ఆర్ఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు



డాక్టర్ హెచ్ రామచంద్ర , మాదిగ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగేష్, ఆర్ పి ఎస్ యువజన రాష్ట్ర అధ్యక్షుడు జీవి ఉజ్వల్, ఎమ్మార్పీఎస్ నాయకులు చిన్న ఆంజనేయులు, ఎస్సీ ,ఎస్టీ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీనుగు రామాంజనేయులు, ఎమ్మార్పీ ఎస్ జిల్లా అధ్యక్షుడు బండారు చంద్ర ,యువసేన అధ్యక్షులు బాసాని శీను, అప్ప కమిటీ జిల్లా అధ్యక్షులు బంగి ఓబుళపతి, ఎమ్మార్పీఎస్ నాయకులు, లింగమయ్య, బండారు హనుమంతు, ప్రకాష్ ,మారుతి, ఓబుల్ రాజు, మల్లికార్జున, మణికంఠ ,అశ్వత్ , ఆర్టిఐ కెపి రాజు తదితరులు పాల్గొన్నారు.

## శుభకార్యాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి నియోజకవర్గ పరిధిలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే రుద్దుకుంట శ్రీదర్ రెడ్డి శుభకార్యాలలో పాల్గొన్నారు. పుట్టపర్తి మండల పరిధిలోని పెడపల్లి తాండ కు చెందిన కన్వీనర్ రవి నాయక్ అన్న కుమార్తె వివాహానికి ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులై న సరస్వతి బాయ్ ,అశోక్ లకు శుభాకాంక్షలు తెలిపారు. కంబాలపర్తి గ్రామానికి చెందిన శేఖర్ నూతన గృహప్రవేశం కార్యక్రమానికి హాజరయ్యారు. అదేవిధంగా ఒడిసి మండలం బాబాసాహెబ్ పల్లి గ్రామానికి చెందిన రవీంద్రారెడ్డి కుమార్తె మానస వివాహానికి హాజరయ్యారు. కొత్తచెరువు మండలం కే లోచర్ల గ్రామానికి చెందిన శ్రీమతి తేజోవతి, ఈశ్వర్ రెడ్డి కుమారుడు రాజేష్ కుమార్, సాయిలీల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పుట్టపర్తి గ్రామీణ మండలం వెంగళమ్మ చెరువు గ్రామానికి చెందిన మాజీ సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ ఈశ్వర్ రెడ్డి



కుమార్తె హేమలత నిశ్చితార్థ వేడుకలకు హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు ఉన్నారు.